www.prajanaava.in
Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల : 5.00

Published from: Karimnagar, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

హైదరాబాద్ | సంపుటి :1 | సంచిక : 350 | బుధవారం | 29 మే 2024

## ఐ డోంట్ కేర్!

- షేక్‌పేట్ మండల పరిధిలో ఆగని భూకబ్జాలు
- ఎన్ని కేసులు పెట్టినా పట్టించుకోని కబ్జారాయుళ్లు
- వరుసగా ఎన్నికలు రావడంతో మరింత రెచ్చిపోయిన కేటుగాళ్లు
- తలలు పట్టుకుంటున్న అధికార యంత్రాంగం

4 లో..



## మూడ్రోజుల వేడుకలు

- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలు
- అమరులకు నివాళి.. సేవా కార్యక్రమాలు
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాలు

2 లో..



2 లో..

## తీర్పు రిజర్వ్

- ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్
- ఇరువర్గాల వాదనలను విన్న కోర్టు



# రైతులపై లాఠీచార్జి

## ఆదిలాబాద్‌లో ఉద్రిక్తత

### విత్తనాల కోసం బారులు

పెద్దఎత్తున తరలిరావడంతో తోపులాట

లాఠీచార్జి చేయలేదని ఎస్పీ ప్రకటన

ఘటనపై హరీశ్ రావు ఆగ్రహం

పలు జిల్లాల్లో విత్తనాల కోసం తిప్పలు

ఆగ్రో షాపుల ముందు పడిగాపులు

**ఆదిలాబాద్, ప్రజానావ :** కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నదాతల కష్టాలు అన్నిఇన్నీ కావు. సాగుకు నీరు లేక పంటలు ఎండిపోయాయి. పండిన ధాన్యం అమ్ముకుందామంటే మద్దతు ధర లేదు. చివరకు ఖరీఫ్ సీజన్ కోసం విత్తనాలు కొందామంటే అవి కూడా అందుబాటులో లేవు. విత్తనాల కోసం బారులు తీరాల్సిన పరిస్థితి ఏర్పడింది. బారులు తీరిన రైతులపై పోలీసులు లాఠీలు ఝుళిపించారు. ఈ ఘటనపై ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం స్పందించారు. ఆదిలాబాద్ లో పత్తి విత్తనాల కొనుగోలు కోసం దుకాణాల వద్దకు వచ్చిన రైతులను పోలీసులు అడ్డుకున్నారని, చదరగొట్టారన్నది అవాస్తవం అని అన్నారు. రైతుల బాగు కోసం ఎటువంటి అపాయం జరగకుండా, వారి క్షేమం కోసం సదుద్దేశంతో రైతులందరినీ ఒక క్రమబద్ధీకరణతో వరుస క్రమంలో ఏర్పాటు చేయడం కోసం పోలీసు సిబ్బంది బందోబస్తు విధులను నిర్వర్తిస్తుంటారని గ్రహించాలని ఎస్పీ తెలిపారు.

మిగతా 2 లో



## ఘనంగా ఎన్టీఆర్ జయంతి

### ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించిన కుటుంబ సభ్యులు

**హైదరాబాద్, ప్రజానావ :** దివంగత నటుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101 జయంతి వేడుకలు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన అభిమానులు, టీడీపీ నేతలు నివాళులర్పించారు. ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు, ఆయా పార్టీల నాయకులు ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్దకు వచ్చి పుష్పాంజలి ఘటించారు. నందమూరి బాలకృష్ణ, పురంధేశ్వరి, జూనియర్ ఎన్టీఆర్, సహా ఇతర కుటుంబ సభ్యులు ఎన్టీఆర్ ఘాట్ వద్దకు వచ్చి నివాళులర్పించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండ వేసి నమస్సులర్పించారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. తెలుగువారి ఘనకీర్తి.. తెలుగువారికి స్ఫూర్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, నందమూరి రామకృష్ణ ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళురల్పించారు. ప్రపంచ వ్యాప్తంగా అన్న అని పిలిపించుకున్న ఏకైక నేత ఎన్టీఆర్ అని రామకృష్ణ పేర్కొన్నారు. దాతల సాయంతో తిరుమలలో నిత్య అన్నదానానికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని అన్నారు. సంక్షేమ పథకాలతో పేదల జీవితాలను మార్చిన నేత ఎన్టీఆర్ అని కీర్తించారు. రాజకీయాలకు సరికొత్త నిర్వచనం చెప్పిన నేత ఎన్టీఆర్ అని దుగ్గుబాటు పురందేశ్వరి అన్నారు.

మిగతా 2 లో



## తెలంగాణ అంటేనే త్యాగాలు.. పోరాటాలు

### ఇక్కడ రాచరిక వ్యవస్థకు తావు లేనేలేదు

- తెలంగాణ పోరాటం స్ఫురించేలా చిహ్నం
- రాష్ట్రగీతం రూపకల్పన బాధ్యతలు అందెశ్రీకి
- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి

2 లో..



## పిచ్చోడి చేతిలో రాయిలా రేవంత్ పాలన

జయజయహే తెలంగాణ గీతం గురించి తెలుసా

రాజముద్రలో మార్పులపై మండిపడ్డ కేటీఆర్

2 లో..



## అవినీతి రహిత పాలన తట్టుకోలేకపోతున్న విపక్షాలు

- కోర్టులంటే తృణమూల్‌కు లెక్కలేదు
- తీర్పులను వక్రీకరిస్తున్నారు
- తీర్పులను అమలు చేసేది లేదని బెదిరింపులు
- బెంగాల్, జార్ఖండ్ ప్రచారంలో ప్రధాని మోడీ

3 లో..



## నిజామాబాద్ జిల్లాలో ఆపరేటర్ బరితెగింపు

- స్కానింగ్‌కు వచ్చే మహిళలపై వికృత చేష్టలు
- న్యూడ్ ఫొటోలు, వీడియోలతో బెదిరింపు
- తన మాట వినకుంటే సోషల్ మీడియాలో ప్రత్యక్షం
- పోలీసులకు ఫిర్యాదు
- రంగంలోకి దిగిన పోలీసులు, కేసు నమోదు


3 లో..



## బీఆర్ఎస్ వ్యతిరేకుల ఫోన్ల ట్యాపింగ్

- మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు సహకారం
- అదనపు ఎస్పీ భుజంగరావు వాంగ్మూలం

3 లో..



## ఠారెత్తిస్తున్న ఎండలు..

- నిప్పులు కక్కుతున్న భానుడు
- దేశ రాజధాని ఢిల్లీలో 48 డిగ్రీల ఉష్ణోగ్రత
- 7 రాష్ట్రాలకు రెడ్ అలర్ట్ జారీ
- జూన్ నుంచే భారీగా వర్షాలు
- రుతుపవనాల రాకతో ముందస్తుగా వానలు
- భారత వాతావరణ శాఖ వెల్లడి

3 లో..

## నిబంధలన మేరకే అనుమతి

- కొత్త మద్యం బ్రాండ్లకు సంబంధించి తమ వద్దకు ఎటువంటి దరఖాస్తులు రాలేదు
- అనుమతులిచ్చే ప్రక్రియ బేవరేజెస్ కార్పొరేషన్ పరిధిలోనే ఉంటుంది
- వాస్తవవాలు తెలుసుకోకుండానే కొన్ని పత్రికలు అసత్య వార్తలు ప్రచురించాయి
- ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

4 లో..

## నరేంద్రమోడీకి ప్రజలతో సంబంధం లేదు

- కేవలం పరమాత్మతోనే ఆయనకు బంధం
- ఎన్నికల ప్రచారంలో రాహుల్ ఎద్దేవా

**లక్నో :** దేశ ప్రజలకు సేవ చేసేందుకు ఆ పరమాత్మే తనను పం పారని ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించారు. మంగళవారం ఉత్తర ప్రదేశ్‌లోని డియోరియాలో జరి గిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహల్ మాట్లాడు తూ.. 'మనలో ప్రతి ఒక్కరూ జీవసం బంధమైన వారు..

మిగతా 2 లో



# తెలంగాణ అంటేనే త్యాగాలు.. పోరాటాలు

## మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ, మే 28 :** తెలంగాణలో రాచరిక వ్యవస్థకు తావులేదని, తెలంగాణ అంటే త్యాగాలు, పోరాటాలని, తెలంగాణ పోరాటాలు, చిహ్నాలు, తెలంగాణ తల్లి, గీతం స్పురించేలా తెలంగాణ చిహ్నం ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతం రూపకల్పన బాధ్యతలు కవి అందెశ్రీకి ఇచ్చామని, అందెశ్రీ ఎవరిని ఎంచుకుని గేయ రూపకల్పన చేస్తారనేది ఆయన ఇష్టమన్నారు. ఏ సంగీత దర్శకుడిని పెట్టి గేయ రూపకల్పన చేయాలనేది తనపనికాదన్నారు. రాష్ట్ర గేయ రూపకల్పన బాధ్యత అంతా అందెశ్రీ దేనని, తెలంగాణ చిహ్న రూపకల్పన నిజామాబాద్ వ్యక్తికి ఇచ్చామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మంగళవారం విరీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడారు. మేడిగడ్డ ప్రాజెక్టు వెన్నెముక ఇరిగిందని తాను ముందే చెప్పానని, గత ప్రభుత్వం నీళ్లను సముద్రంలోకి విడిచిందని, సముద్రంలో పోసిన నీళ్లకు కరెంట్ బిల్లు కట్టమని చెప్పారు. ఎన్నికల కోడ్ రాష్ట్రంలో ఉన్నందున ఫోన్ టాపింగ్‌పై సవిరీక్ష జరపలేదన్నారు. ఫోన్ టాపింగ్ అంశం అధికారులు చూసుకుంటున్నారని, దానితో తనకు ఎలాంటి సంబంధం లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హార్డ్ డిస్కులను ధ్వంసం చేశారని, అన్నింటిపై సీబీఐ విచారణ అడిగే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఫోన్ టాపింగ్‌పై సీబీఐ విచారణ ఎందుకు కోరడం లేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. తాను ఫోన్ ట్యాపింగ్ చేయించడం లేదని, అలాంటి పనులు చేయనని స్పష్టం చేశారు. బ్యాకప్ డేటాకు సంబంధించిన హార్డ్ డిస్కులు ఫామ్ హౌస్‌లో ఉన్నాయో.. ఇంకా ఎక్కడ ఉన్నాయో విచారణ అధికారులు తేల్చాలని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో విద్యుత్ సమస్య, కోతలు లేవని, కొన్ని చోట్ల వర్షాల కారణంగా సదుపాయాలలో అవంతరాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పక్క రాష్ట్రంలో పోలీసు అధికారులందరినీ కూడా ఎన్నికల సమయంలో ట్రాన్స్‌ఫర్ చేశారని, తెలంగాణలో ఎలాంటి ట్రాన్స్‌ఫర్‌లు లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయన్నారు. ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలు ఎలాంటి ఆరోపణలు చేయకుండా ఎన్నికలు జరిగాయని, స్వేచ్ఛాయుత వాతావరణంలో రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహించామన్నారు. ఎక్కడ కూడా అధికార దుర్వినియోగం చేశామని ప్రతిపక్షాలు సైతం ఆరోపణలు చేయలేదన్నారు. కాగా ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ అవతరణ దినోత్సవం కార్యక్రమానికి హాజరుకావాలని కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీకి ఆహ్వానం పంపించారు. అయితే ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు కొనసాగుతుందన్నారు. ఈ కేసుపై ఇంకా ఎలాంటి రివ్యూ చేయలేదన్నారు. ఇటు మేడిగడ్డపై జ్యుడిషియల్ విచారణ నివేదిక తర్వాత నిర్ణయం తీసుకుంటామన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే చాలా విషయాలు చర్చించేది ఉందని చెప్పారు. కాళేశ్వరం కరెంటు బిల్లులు అన్ని సముద్రం లో వదిలిన నీళ్లల్లాంటివని విమర్శించారు. 52 టీఎంసీల నీళ్లు సముద్రం పాలు అయ్యాయని చెప్పారు. తెలంగాణ లో ఎన్నికలు పారదర్శకంగా జరిగాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఆత్మ, ఉద్యమ స్ఫూర్తి, ప్రజల ఆకాంక్షలు ప్రతిబింబించేలా రాష్ట్ర అధికారిక చిహ్నం తయారవుతోందన్నారు. అధికారిక చిహ్నంపై చిత్రకారులు రుద్ర రాజేశంతో సీఎం రేవంత్ రెడ్డి సోమవారం ఆయన నివాసంలో చర్చించారు. ఈ సందర్భంగా పలు నమూనాలను ఆయన పరిశీలించారు. తుది నమూనా ఎలా రావాలన్న అంశంపై సూచనలు చేశారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి

(మొదటిపేజీ తరువాయి)

ఎన్టీఆర్‌తోనే తెలుగువారి సత్తా ప్రపంచానికి తెలిసిందన్నారు. సంక్షేమానికి నాంది పలికిన నాయకుడు ఎన్టీఆర్ అని.. ఎన్టీఆర్ అంటే సినీ, రాజకీయ రంగంలో ప్రభంజనం అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ముందుకు వెళతామన్నారు. ఆయా రాజకీయ పార్టీలకు చెందిన నేతలు కూడా ఎన్టీఆర్ ఘాట్ వద్దకు చేరుకుని నివాళులర్పించారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద రఘురామకృష్ణం రాజు నివాళులర్పించారు. చంద్రబాబు నాయకత్వంలో టీడీపీ విజయం సాధించబోతోందన్నారు. ఏడు రోజుల్లో ఏపీలో టీడీపీ అధికారం చేపట్టబోతోందన్నారు. తనకు ఊహ తెలిసినప్పటి నుంచి తాను ఎన్టీఆర్ అభిమానిని అని అన్నారు. 1991లో ఎన్టీఆర్‌ను కలసిన సందర్భం తన జీవితంలో మధురమైన క్షణాలు అని రఘురామ పేర్కొన్నారు. ఎన్టీఆర్ మాదిరి మానవత్వం ఉన్న నేతలు శతాబ్దంలోనే లేరన్నారు. రాజకీయాల్లో ఎన్టీఆర్‌ది అతిపెద్ద స్థాయి అని.. ఎన్టీఆర్‌కు కేంద్రం భారతరత్న ఇచ్చి గౌరవిస్తోందన్న నమ్మకం తనకుందన్నారు. అంబేద్కర్, పూలే మాదిరి.. ఎన్టీఆర్ జయంతిని కూడా రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని రఘురామ డిమాండ్ చేశారు. టీడీపీ నేత కంభంపాటి రామ్మోహనరావు ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. జూన్ 4న ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాబోతోందన్నారు. ఏపీలో అధికారంలోకి వచ్చాక తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీకి గౌరవం ఉండేలా చూస్తామన్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి కంభంపాటి విజ్ఞప్తి చేశారు. ఎన్టీఆర్ 101 జయంతి సందర్భంగా గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మాజీ మంత్రులు మోత్కుపల్లి నర్సింహులు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, కాట్రగడ్డ ప్రసూన, బక్కిన నరసింహులు తదితరులు నివాళులర్పించారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించిన ఎర్రబెల్లి దయాకర్ విరీడియాతో మాట్లాడుతూ.. ఎన్టీఆర్‌ను గొప్పతనాన్ని స్మరించుకున్నారు. ఎన్టీఆర్‌కు కేంద్రం భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ తనకు దైవ సమానులు అని.. తనకు రాజకీయ జీవితాన్ని ప్రసాదించిన నాయకుడు అని అన్నారు. తాను మెదటి నుంచి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకినని.. 25 ఏళ్ళ వయస్సుకే తనకు ఎన్టీఆర్ వరంగల్ జిల్లా పార్టీ పదవి ఇచ్చారని అన్నారు. ఎన్టీఆర్ ఆశీర్వాదంతోనే 26 ఏళ్ళకే తాను ఎమ్మెల్యేగా పోటీ చేశానని ఎర్రబెల్లి చెప్పుకొచ్చారు. ఎన్టీఆర్ తెలుగువారికి గర్వకారణం అని.. పెన్షన్లు, కిలో రెండు రూపాయల బియ్యం పరిచయం చేశారని కీర్తించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే ప్రస్తుత ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని చెప్పుకొచ్చారు.



## ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వడం సముచితం

### నివాళి సందర్భంగా చిరంజీవి పోస్ట్

**హైదరాబాద్, మే 28 :** లెజెండ్ నందమూరి తారక రామారావుకు అత్యున్నత పురస్కారం రావాలని మెగాస్టార్ చిరంజీవి ఆకాక్షించారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నటరత్న నందమూరి తారక రామారావు 101వ జయంతిని పురస్కరించుకుని ఎన్టీఆర్‌ను స్మరించుకున్నారు చిరంజీవి. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా చేసిన పోస్ట్ వైరల్ అవుతోంది. ముఖ్యంగా ఎన్టీఆర్‌ను 'భారతరత్న' పురస్కారంతో గౌరవించాలని మరోమారు చిరంజీవి ఈ ట్వీట్‌లో పేర్కొనడం విశేషం. ఎందుకంటే, ఇంతకుముందు పలుమార్లు కూడా ఆయన ఇదే విషయాన్ని ప్రస్తావించారు. తనకు పద్మవిభూషణ్ వచ్చిన సందర్భంలోనూ ఎన్టీఆర్ పేరు ప్రస్తావించి, ఆయనకు 'భారతరత్న'తో గౌరవించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 'కొందరి కీర్తి అజరామరం. తరతరాలు శాశ్వతం. భావితరాలకు ఆదర్శం. నందమూరి తారక రామారావుగారిని ఈ రోజు గుర్తుచేసుకుంటూ, వారు ప్రజా జీవితంలో చేసిన సేవలకు భారతరత్న పురస్కారం సముచిత గౌరవం అని భావిస్తున్నాను. తెలుగు వారి ఈ చిరకాల కోరికని కేంద్ర ప్రభుత్వం తప్పక మన్నిస్తుందని ఆశిస్తున్నాను..' అంటూ చిరంజీవి పేర్కొన్నారు. చిరంజీవి చేసిన ఈ పోస్ట్‌కు నెటిజన్లు కూడా రియాక్ట్ అవుతున్నారు. చిరంజీవిపై ప్రశంసలు కురిపిస్తున్నారు. చిరంజీవ అనే కాదు కానీ.. తెలుగు తమ్ముళ్లకు మిగిలిపోయింది.

# రైతులపై లాఠీచార్జి

(మొదటిపేజీ తరువాయి)

దుకాణాల్లోకి దూసుకెల్లకుండా ప్రశాంతంగా రైతులను క్రమబద్ధీకరణలో వరుస క్రమంలో విత్తనాలను సేకరించి తిరిగి వెళుతున్నారని గ్రహించాలన్నారు. ఎటువంటి ఆందోళనకర పరిస్థితులు ఆదిలాబాద్ లో ఏర్పడలేదని.. రైతులతో తీవ్ర వాగ్వాదం, తోపులాట అనేది జరగలేదన్నారు. పోలీసులు ఏ ఒక్క రైతుపై కూడా లాఠీచార్జ్ చేయడం జరగలేదని పేర్కొన్నారు. ఇలాంటి ఆందోళనకర అవాస్తవమైన, వార్తలను ప్రచురించి ప్రశాంతమైన రైతులకు ఇబ్బందికర పరిస్థితిని తీసుకురాకూడదని తెలిపారు. అవాస్తవమైన వార్తలను, ట్రోలింగ్ లను ప్రచురించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పత్తి విత్తనాల కోసం రైతులు పడే ఇబ్బందులపై మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావ్ స్పందించారు. పత్తి విత్తనాల కోసం వచ్చిన రైతుల పైన ఎలాంటి లాఠీ ఛార్జ్ జరగలేదన్నారు. విత్తనాల కోసం భారీగా రైతులు తరలి వచ్చింది వాస్తవమేనని.. రైతులు అధైర్య పడవద్దు.. ప్రతీ రైతుకు కావాల్సిన విత్తనాలను అందిస్తామని తెలిపారు. రైతుల పక్షాన నిలిచే పార్టీ కాంగ్రెస్ ఒక్కటేనని అన్నారు. ప్రతీ రైతుకు పత్తి గింజలు అందిస్తామని.. రైతులపై లాఠీ ఛార్జ్ అంటూ కావాలని బీఆర్ఎస్, బీజేపీ నేతలు చేస్తున్న ప్రచారం మాత్రమేనని ఆరోపించారు. విత్తనాల కోసం ఆందోళన పడాల్సిన పనిలేదు.. అందుబాటులో ఉన్నాయని ప్రేమ్ సాగర్ రావ్ తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది అన్నదాతలకు కష్టాలు మొదలయ్యాయి. సాగుకు నీరు లేక పంటలు ఎండిపోతున్నాయి. పండిన ధాన్యం అమ్ముకుందామంటే మద్దతు ధర లేదు. చివరకు ఖరీఫ్ సీజన్ కోసం విత్తనాలు కొందామంటే అవి కూడా అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విత్తనాల కోసం బారులు తీరాల్సిన పరిస్థితి ఏర్పడింది. బారులు తీరిన రైతులపై పోలీసులు లాఠీచార్జి చేశారు. ఈ ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తెస్తానన్న మార్పు ఇదేనా..? ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పత్తి విత్తనాల కోసం బారులు తీరిన రైతులపై పోలీసులు లాఠీలు ఝుళిపించడం దారుణం, అత్యంత బాధాకరం. సాగునీరు, కరెంటు మాత్రమే కాదు.. విత్తనాలు కూడా రైతులకు అందించలేని స్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం చేరుకుంది. కాంగ్రెస్ పాలనలో రైతన్న బతుకులు ఆగమయ్యాయి. ఐదు నెలల్లోనే రైతులు రోడ్డెక్కాల్సిన దుస్థితి వచ్చింది. అన్నదాతలపై పోలీసులు చార్జ్ చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణం వారికి క్షమాపణ చెప్పాలి. ఇందుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, విత్తనాలను పంపిణీ చేసే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలి అని హరీశ్ రావు ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. మరోవైపు నాకాలం సాగుకు రైతులు సిద్ధమవుతున్నారు. జనుము, జీలుగ విత్తనాల కోసం వ్యవసాయ రైతు సేవా కేంద్రాలు, ప్రభుత్వ విత్తన పంపిణీ కేంద్రాల చుట్టూ దాతలు తిరుగుతున్నారు. సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలో జీలుగు, జనుము విత్తనాల కోసం రైతుల కష్టాలు పడుతున్నారు. ఆగ్రో షాపుల ముందు పుల్కల్ లో ఉదయం నుండి పాస్ బుక్ జీరాక్స్ లను రైతులు లైన్ లో ఉంచారు. విత్తనాల కొరతతో గత కొన్ని రోజులగా అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. దుబ్బాకలో పత్తి విత్తనాల కోసం రైతులు బారులు తీరారు. వ్యవసాయ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వానాకాలం సాగుకు రైతులు సిద్ధమవుతున్నారు. జనుము, జీలుగ విత్తనాల కోసం వ్యవసాయ రైతు సేవా కేంద్రాలు, ప్రభుత్వ విత్తన పంపిణీ కేంద్రాల చుట్టూ దాతలు తిరుగుతున్నారు. డిమాండ్‌కు తగ్గట్టుగా నిల్వలు లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పచ్చి కూరగాయల విత్తనాల కొరత లేదని, రైతులకు సకాలంలో విత్తనాలు అందజేస్తామని అధికారులు చెబుతున్నారు. గతేడాదితో పోలిస్తే ఈసారి మే నెలలోనే వర్షాలు కురిశాయి. రైతులు ముందస్తుగా సాగుకు సిద్ధమవుతున్నారు. దీంతో పచ్చి కూరగాయల విత్తనాలకు గిరాకీ ఏర్పడిరది. జనుము కంటే రైతులు సన్నద్ధం చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. కానీ ఇతర రాష్ట్రాల నుంచి విత్తనాలు దిగుమతి చేసుకోవడంలో జాప్యం జరుగుతోంది. దీంతో సకాలంలో విత్తనాలు అందడం లేదు. విత్తనాల కొరత లేదని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా నిల్వలు ఉండడంతో మరిన్ని విత్తనాలు దిగుమతి అవుతాయని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. నాట్లు వేసేందుకు జూన్ మొదటి వారం వరకు సమయం ఉందని చెబుతున్నారు. సరైన వర్షాలు లేకుంటే పచ్చని పంటలు వేసేందుకు రైతులు తొందరపడవద్దని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. నీటి సౌకర్యం ఉంటేనే విత్తనాలు కొనుగోలు చేసి సాగు చేయాలని సూచించారు. కాగా.. వ్యవసాయ రైతు సేవా కేంద్రాలకు సరిపడా విత్తనాలు వస్తాయని అధికారులు చెబుతున్నారు.

# లాఠీచార్జిని ఖండించిన కేటీఆర్

### రాజకీయాలు పక్కన పెట్టి రైతులను ఆదుకోండి

**హైదరాబాద్, మే 28 :** ఆదిలాబాద్‌లో రైతన్నలపైన లాఠీచార్జిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండిరచారు. రైతన్నలపైన దాడి చేసిన ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతన్నలపైన దాడులు జరుగుతుంటే ముఖ్యమంత్రి ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం, ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉండడం సిగ్గుచేటు అని కేటీఆర్ మండిపడ్డారు. రాజకీయాలు పక్కన పెట్టి రైతన్నల సమస్యలను పట్టించుకోవాలని ముఖ్యమంత్రికి కేటీఆర్ సూచించారు. ఐదు నెలల్లోనే రాష్ట్రం వ్యవసాయ సంక్షోభంలో కూరుకుపోవడం ముమ్మాటికి ప్రభుత్వ పరిపాలన వైఫల్యమే. రాష్ట్రంలో రైతన్నల సమస్యలపైన ముఖ్యమంత్రి వెంటనే ఒక ఉన్నత స్థాయి సవిరీక్ష సమావేశం నిర్వహించాలి. రైతన్నలపైన లాఠీచార్జ్ చేసిన అధికారులపైన కేసులు నమోదు చేసి, చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతన్నల పైన ప్రభుత్వ దాడులు ఇలానే కొనసాగితే బీఆర్ఎస్ పార్టీ ఊరుకోదని కేటీఆర్ హెచ్చరించారు. విత్తనాల కోసం బారులు తీరిన రైతన్నలపై లాఠీచార్జ్ అత్యంత దారుణం అన్న కేటీఆర్, ఇది రైతన్నలపైన ప్రభుత్వ దాడి అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లో రాష్ట్ర వ్యవసాయాలను ముఖ్యంగా రైతన్నల పరిస్థితి పూర్తిగా దిగజారి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతన్నలకు కావాల్సిన సాగునీటి నుంచి మొదలుకొని, రైతుబంధు పెట్టుబడి సహాయం వరకు, చివరికి కనీసం విత్తనాలు అందించలేని దుర్మార్గ పూరిత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. మార్పు తెస్తాం, ప్రజాపాలన అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ రైతన్నలపైన లాఠీఛార్జ్ పేరుతో దాడులు చేయడమే కాంగ్రెస్ పార్టీ తీసుకువస్తామన్న మార్పా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. రైతన్నలపైన ప్రభుత్వం ఇలా లాఠీ చార్జీల పేరుతో దాడులకు పాల్పడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# పిచ్చోడి చేతిలో రాయిలా రేవంత్ పాలన

- జయజయహే తెలంగాణ గీతం గురించి తెలుసా
- రాముద్రలో మార్పులపై మండిపడ్డ కేటీఆర్



**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరు పిచ్చోడి చేతిలోరాయిలా తయారయ్యిందని, రేవంత్ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే రాష్ట్ర గేయంలో మార్పులకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టగా, తాజాగా రాష్ట్ర రాజముద్రపై సైతం మార్పులు చేపడుతుండటంతో మాజీ మంత్రి కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పిచ్చోడి చేతిలో రాయిలాగా రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన ఉందంటూ కాంగ్రెస్ సర్కార్ పై విమర్శలు గుప్పించారు. ప్రముఖ కళాకారుడు అలె లక్ష్మణ్ రూపొందించిన రాష్ట్ర రాజముద్రలో తెలంగాణ చరిత్రకి, సాంస్కృతిక వారసత్వానికి, గంగా- జమునా తహజీబుకి ప్రతీకలుగా కాకతీయ తోరణం, చార్మినార్ ఉండటం.. రాచరిక పోకడనట అంటూ అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్ర గీతంలో మాత్రం రాజముద్రలో ఉన్న చార్మినార్ గురించి 'గోల్కొండ నవాబుల గొప్ప వెలుగే చార్మినార్' అని పాడుకోవాలి అంటూ కేటీఆర్ సెటైర్లు వేశారు. 'కాకతీయ కళాప్రభల కాంతిరేఖ రామప్ప' అని అదే రాచరిక పరిపాలన గురించి ప్రస్తుతించాలి ! అసలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గాని, ఆయన మంత్రి వర్గంలో ఒక్కరికైనా రాష్ట్రగీతంలో ఏమున్నదో తెలుసా ? అని సోషల్ విరీడియా వేదికగా మాజీ మంత్రి కేటీఆర్ చేసిన పోస్ట్ వైరల్ అవుతోంది. ఇదేం రెండునాల్కల వైఖరి..! ఇదెక్కడి మూరపు ఆలోచన అంటూనే కాకతీయ కళాతోరణంపై ఎందుకంత కోపం.. చార్మినార్ చిహ్నంపై ఎందుకంత చిరాకు అని కేటీఆర్ ప్రశ్నించారు. అవి రాచరికపు గుర్తులు కాదు.. వెయ్యేళ్ల సాంస్కృతిక వైభవానికి చిహ్నాలు అని, వెలకట్టలేని తెలంగాణ అస్తిత్వానికి నిలువెత్తు ప్రతీకలు అని కేటీఆర్ పేర్కొన్నారు. జయజయహే తెలంగాణ గీతంలో ఏముందో తెలుసా ? కాకతీయ కళాప్రభల కాంతిరేఖ రామప్ప అని, గోల్కొండ నవాబుల గొప్ప వెలుగే ఈ చార్మినార్ చిహ్నం. అధికారిక గీతంలో కీర్తించి.. అధికారిక చిహ్నంలో మాత్రం అవమానిస్తారా..? రెండు నాల్కల ధోరణి ఏంటని ప్రశ్నించారు. చార్మినార్ అంటే ఒక కట్టడం కాదు.. విశ్వనగరం హైదరాబాద్ కు ఐకాన్ అన్నారు. కాకతీయ కళాతోరణం అంటే ఒక నిర్మాణం కాదు.. సిరిసంపదలతో వెలుగొందిన ఈ నేలకు నిలువెత్తు సంతకం కానీ.. వాటిని రాష్ట్ర అధికారిక చిహ్నం నుంచి తొలగించడం అంటే.. తెలంగాణ చరిత్రను చెరిపేయడమే అని, 4 కోట్ల తెలంగాణ ప్రజల గుండెలను గాయపరచడమే అని కేటీఆర్ రాసుకొచ్చారు. కర్ణాటక అధికారిక చిహ్నంలోనూ రాచరికరపు గుర్తులు ఉంటే.. అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని తొలగిస్తుందా చెప్పండి. భారత జాతీయ చిహ్నంలో అశోకుడి స్థూపం నుంచి స్వీకరించిన 3 సింహాలు ఉన్నాయి.. జాతీయ పతాకంలో ధర్మచక్రం ఉందని, వాటిని ఏం చేయాలనుకుంటున్నారో చెప్పాలని కేటీఆర్ ప్రశ్నించారు. కాకతీయుల కాలంలో నిర్మించిన చెరువులనూ పూడ్చేస్తారా ? అసెంబ్లీని కూల్చేస్తారా? నేడు తెలంగాణ గుర్తులు మారుస్తామంటున్నారు.. రేపు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ సరిహద్దులూ చెరిపేస్తారా అని ఎక్స్ లో కేటీఆర్ ట్వీట్ చేశారు. గత పదేళ్లుగా తెలంగాణ ప్రభుత్వ అధికారిక చిహ్నంపై యావత్ రాష్ట్ర ప్రజల ఆమోదం ఉంది. సబ్బండ వర్ణాల మనసు గెలుచుకున్న సంతకం సైతం ఉందన్నారు. కానీ నేడు రాజకీయ ఆనవాళ్లను తొలగించాలన్న కక్షతో తెలంగాణ అధికారిక చిహ్నాన్ని చెరిపేస్తే సహించేది లేదని కేటీఆర్ హెచ్చరించారు. ఓరుగల్లు సాక్షిగా... విరీ సంకుచిత నిర్ణయాలపై సమరశంఖం పూరించి, తెలంగాణ ప్రజల్ని ఏకం చేసి ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరికలు పంపారు.

# మూడ్రోజుల వేడుకలు

- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలు
- అమరులకు నివాళి.. సేవా కార్యక్రమాలు
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాలు

**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది. పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ ఆదేశాలతో మూడురోజులు వివిధ కార్యక్రమాలు చేపడతారు. జూన్ 1 నుంచి 3 వరకు మూడురోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా ఈ వేడుకలను నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపుని చ్చారు. ఇందులో భాగంగా మూడురోజుల కార్యక్రమాలను పార్టీ ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న తెలంగాణభవన్‌లో నిర్వహించే ముఖ్య కార్యక్రమానికి కేసీఆర్ హాజరుకానున్నారు. ఈ వేడుకల్లో తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరులను స్మరించుకోనున్నారు. వారి త్యాగాలను గుర్తు చేసుకో నున్నారు. దశాబ్దకాలంపాటు ప్రగతిని సాధించి దేశానికే ఆదర్శంగా తెలంగాణను నిలిపిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని కేసీఆర్ పునరుద్ఘాటించారు. ఈ చారిత్రక సందర్భంలో దశాబ్ది ముగింపు వేడులను ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి దాకా కార్యకర్తలు, పార్టీ అందించే సూచనలను అనుసరించి ముగింపు వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జూన్ 1న శనివారం గన్‌పార్ అమరవీరుల స్థూపం నుంచి ట్యాంక్‌బండ్‌పై ఉన్న అమరజ్యోతి వరకు రాత్రి 7 గంటలకు క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణత్యాగాలు చేసిన అమరులకు పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులు అర్పిస్తారు. జూన్ 2 ఆదివారం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించి దశాబ్ది కాలం గడుస్తున్న నేపథ్యంలో ముగింపు వేడుకల సభను పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన నిర్వహిస్తారు. అదేరోజు హైదరాబాద్‌లో పలు దవాఖానాలు, అనాథ శరణాలయాల్లో పార్టీ ఆధ్వర్యంలో పండ్లు, మిఠాయిలు పంపిణీ చేస్తారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను, జాతీయ జెండాను ఎగరవేస్తారు. ఆయా జిల్లాల్లోని దవాఖానలు, అనాథ శరణాలయాల్లో స్వీట్లు, పండ్లు పంపిణీ చేస్తారు. కార్యకర్తలు పాల్గొనాలని సూచించారు.

# తీర్పు రిజర్వ్

- ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్
- ఇరువర్గాల వాదనలను విన్న కోర్టు

**న్యూఢిల్లీ, మే 28 :** ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. మద్యం పాలసీ కేసులో కవిత ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్‌ను కోరారు. ఈ కేసులో ఇరువర్గాల వాదనలు విన్న జస్టిస్ స్వర్ణకాంత శర్మ ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. కవిత తరఫున న్యాయవాది వానదలు వినిపిస్తూ.. విచారణ సమయంలో దర్యాప్తు సంస్థలకు ఆమె సహకారం అందిస్తున్నారన్నారు. అయితే, కవితకు బెయిల్ ఇవ్వొద్దని ఈడీ, సీబీఐ వాదనలు వినిపించాయి. బెయిల్ ఇస్తే సాక్ష్యాలను ధ్వంసం చేసే అవకాశం ఉందని పేర్కొన్నాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అక్రమ సొమ్ము నేరుగా కవితకు చేరిందని ఈడీ వాదించింది. కేసులో కవిత కీలక పాత్రధారి అని.. ఇందుకు వాట్సాప్ చాట్, ఇతర ఆధారాలు ఉన్నాయని పేర్కొంది. కవిత తరఫున న్యాయవాది నితీష్ రాణా కౌంటర్ వాదనలు వినిపించారు. కేసులో బుచ్చిబాబును నిందితుడిగా చేర్చకపోవడం.. అరెస్టు చేయకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. బుచ్చిబాబు స్టేట్‌మెంట్లు కోర్టు పట్టించుకోవద్దని.. ఆగస్టు 2023 తర్వాత ఎలాంటి కొత్త సాక్ష్యాలు ఈడీ చూపించలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సాక్ష్యాల ధ్వంసం చేసిన సమయంలో ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. కవిత తన ఫోన్లు పని మనుషులకు ఇచ్చారని.. రూ.190 కోట్ల అక్రమ సొమ్ము చేరిందన్న ఈడీ వాదనలో నిజం లేదన్నారు. దీనిపై ఎలాంటి సాక్ష్యాలు ఈడీ చూపలేదన్నారు. కవిత అరెస్ట్ విషయంలో సీబీఐ చట్ట ప్రకారం నడుచుకోలేదని.. కవిత అరెస్టుకు సీబీఐ కారణాలు చెప్పలేదని పేర్కొన్నారు. ఈడీ వాదనలు వినిపిస్తూ.. కవిత ఈడీకి ఇచ్చిన ఫోన్ల డేటాను ఫార్మాట్ చేసినట్టు ఫోరెన్సిక్ నివేదిక ఇచ్చిందని పేర్కొంది. సూర్యాస్తమయానికి ముందే కవితను అరెస్టు చేశామని.. ట్రాన్సిట్ రిమాండ్ అవసరం లేదని.. గోప్యత హక్కును భంగపరచలేదని ఈడీ వాదించింది. ఇరువర్గాల వాదనలను విన్న కోర్టు బెయిల్ పిటిషన్ నిర్ణయాన్ని రిజర్వ్ చేసింది.

# నరేంద్రమోడీకి ప్రజలతో సంబంధం లేదు

(మొదటిపేజీ తరువాయి)

కానీ నరేంద్ర మోడీ జీవసంబంధమైన వారు కాదు. సేవ చేయడానికి ఆయనను పరమాత్మ పంపారు. అయితే రైతులు, కార్మికులకు సేవ చేసేందుకు పరమాత్మ ప్రధాని నరేంద్ర మోడీని పంపలేదు. కానీ అంబానీ, అదానీలకు సాయం చేయడానికే పరమాత్మ ఆయనను పంపారు' అని ఆయన ఎద్దేవా చేశారు. నిజంగా పరమాత్మ మోడీని పంపి ఉంటే ఆయన పేదలు, రైతులకు సాయపడేవారని రాహుల్ చెప్పారు. బడా పారిశ్రామికవేత్తలు, సంపన్నుల సేవలో మోడీ తరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి ప్రజా సమస్యల్ని కాషాయనేతలు విస్మరిస్తున్నారని రాహుల్ ఆరోపించారు.



# బీఆర్ఎస్ వ్యతిరేకుల ఫోన్ల ట్యాపింగ్

• మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు సహకారం • అదనపు ఎస్పీ భుజంగరావు వాంగ్మూలం

**హైదరాబాద్, ప్రజానావ:** ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో ఇంటెలిజెన్స్ అదనపు ఎస్పీ భుజంగరావు వాంగ్మూలంలో మరిన్ని సంచలన విషయాలు బయటకు వచ్చాయి. దర్యాప్తు బృందానికి భుజంగరావు కీలక విషయాలు వెల్లడిరచారు. 'భారాసకు వ్యతిరేకంగా పనిచేసే వారి ఫోన్లు ట్యాప్ చేశాం. మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు సహకారంతో ట్యాపింగ్ చేశాం. భాజపా, కాంగ్రెస్‌లకు ఆర్థికంగా సాయపడే వారి ఫోన్లు ట్యాప్ చేశాం. భారాసలో వ్యతిరేక స్వరం వినిపించే నేతల ఫోన్లు ట్యాప్ చేశాం. ఎస్ఓటీ, టాస్క్‌ఫోర్స్ సహకారంతో ఫోన్ ట్యాపింగ్ చేశాం. విపక్ష నేతలు, విద్యార్థి నేతలు, జర్నలిస్టుల ఫోన్లు ట్యాప్ చేశాం' అని భుజంగరావు చెప్పినట్లు సమాచారం. 'విపక్ష నేతల కుటుంబ సభ్యుల ఫోన్లు, వాహనాలు ట్రాక్ చేశాం. జీహెచ్ఎంసీ ఎన్నికల సమయంలో ట్యాపింగ్ చేశాం. మూడు ఉప ఎన్నికల సమయంలోనూ ట్యాపింగ్ చేశాం. మునుగోడులో భాజపా, కాంగ్రెస్ మద్దతుదారుల ఫోన్లు ట్యాప్ చేశాం. మాదాపూర్ ఎస్ఓటీ పోలీసుల మద్దతుతో ఆపరేషన్ చేపట్టాం. మళ్లీ భారాసను అధికారంలోకి తెచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేశాం. బీఆర్ఎస్ నేతల సూచనలతో పలు సెటిల్‌మెంట్లు చేశాం. కంపెనీలు, వీఐపీలు, వ్యాపారవేత్తల వివాదాలు సెటిల్ చేశాం. రెండు ప్రైవేట్ ఆస్పత్రుల నుంచి భారీగా డబ్బు తరలించాం. భారాస నేతల ఆదేశాలతో టాస్క్‌ఫోర్స్ వాహనాల్లో డబ్బు తీసుకెళ్లాం' 'రియల్టర్ సంధ్యా శ్రీధర్‌రావు ఎలక్టోరల్ బ్యాండ్లు కొనేలా చేశాం. మాట వినకపోతే కేసులతో ఇబ్బంది పెడతామని హెచ్చరించాం. కామారెడ్డి అసెంబ్లీ ఎన్నిక కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాం. వెంకటరమణారెడ్డి, రేవంత్ సోదరుడు కొండల్ రెడ్డిపై నిఘా పెట్టాం. పేపర్ లీకేజీపై కేటీఆర్‌ను విమర్శించిన వారి ఫోన్లు ట్యాప్ చేశాం' అని భుజంగరావు చెప్పినట్లు సమాచారం.

# అమెరికాలో తుఫాన్ విధ్వంసం

- 22 మంది మృతి, పలువురికి గాయాలు
- వందలాది భవనాలు ధ్వంసం
- విద్యుత్ సేవలో తీవ్ర అంతరాయం
- అంధకారంలో 5 లక్షల మంది



**టెక్సాస్, మే 28 :** అమెరికాలోని టెక్సాస్, ఓక్లహోమా, ఆర్కన్సాస్‌లను భారీ తుఫాన్ కుదిపేస్తుంది. నాలుగు రాష్ట్రాల్లో తుఫాను కారణంగా 22 మంది మరణించడంతో పాటు వందలాది భవనాలు ధ్వంసమయ్యాయి. అర్కాన్సాస్‌లో ఎనిమిది మంది, టెక్సాస్‌లో ఏడుగురు, కెంటుకీలో నలుగురు, ఓక్లహోమాలో ఇద్దరు మరణించారు అని అధికారులు తెలిపారు. సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నందున మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.కాగా,ఈ తుఫాను కారణంగా సోమవారం రాత్రి విద్యుత్ సేవలో అంతరాయంతో టెక్సాస్, కాన్సాస్, మిస్సోరీ, అర్కాన్సాస్, టెన్నెస్సీ, కెంటుకీలలో నాలుగు లక్షల 70 వేల మందికి పైగా ప్రజలు విద్యుత్తు లేకుండా ఉండవలసిన పరిస్థితి ఏర్పాడిరది. తుఫాన్ ధాటికి అనేక వాహనాలు కొట్టుకుపోయాయి. అలాగే, జార్జియా, సౌత్ కరోలినాలోని కొన్ని ప్రాంతాలు సోమవారం మధ్యాహ్నం వరకు తీవ్రమైన తుఫాన్ హెచ్చరికలో ఉన్నాయని నేషనల్ వెదర్ సర్వీస్ తెలిపింది. వాతావరణ సేవ కూడా ఒహియో, టేనస్సీ లోయలలో సుడిగాలి గురించి హెచ్చరికలు జారీ చేసింది. టోర్నడోల కారణంగా బలమైన గాలులు, బేస్‌బాల్‌లంత పెద్ద వడగళ్ళు, అలాగే కుండపోత వర్షాలు ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని తుఫాను అంచనా కేంద్రం వెల్లడించింది.

## అవినీతి రహిత పాలన

# తట్టుకోలేకపోతున్న విపక్షాలు

- కోర్టులంటే తృణమూల్‌కు లెక్కలేదు
- తీర్పులను వక్రీకరిస్తున్నారు
- తీర్పులను అమలు చేసేది లేదని బెదిరింపులు
- బెంగాల్, జార్ఖండ్ ప్రచారంలో ప్రధాని మోదీ



**కోల్‌కతా, మే 28 :** తృణమూల్‌కు న్యాయస్థానాలంటే లెక్కలేదని, కోర్టు తీర్పులను ఖాతరు చేయడం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. పశ్చిమబెంగాల్‌లోని జాదవ్‌పూర్, బారాసత్‌లో మంగళవారంనాడు సుడిగాలి ప్రచారంలో తృణమూల్ కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. కోర్టుల తీర్పులను అమలు చేసేది లేదని టీఎంసీ చెబుతుండటంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తమకు అనూకూలంగా తీర్పులు ఇవ్వని న్యాయమూర్తులపై గూండాలను సైతం ఉసిగొలుపుతారా? అని ప్రశ్నించారు.పశ్చిమబెంగాల్‌లో 2010 నుంచి వివిధ వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఓబీసీ స్టేటస్‌ను కోల్‌కతా హైకోర్టు ఇటీవల తోసిపుచ్చింది. ఈ తీర్పును మమతా బెనర్జీ తప్పుపట్టారు. తీర్పు తమకు ఆమోదయోగ్యం కాదన్నారు. కోర్టు తీర్పుపై బీజేపీ ప్రభావం కనిపిస్తోందని ఆరోపించారు. 2010 తర్వాత మంజూరు చేసిన ఈబీసీ సర్టిఫికెట్లు చెల్లవంటూ కోల్‌కతా హైకోర్టు తీర్పు ఆమోదయోగ్యం కాదని టీఎంసీ ప్రకటించడం తనకు దిగ్భ్రాంతి కలిగించిందని ఎన్నికల ప్రచార సభలో మోదీ చెప్పారు. తమ మోసాలు, అబద్ధాలు బహిర్గతం కావడం టీఎంసీకి ఇష్టం ఉండదని, న్యాయవ్యవస్థ పట్ల, రాజ్యాంగం పట్ల వారికి విశ్వాసం లేదా? అని ప్రశ్నించారు. తమ మోసాలు బయటపెట్టిన న్యాయమూర్తులపై కూడా గూండాలను ఉసిగొల్పుతారా అనేది తాను తెలుసుకోవాలనుకుంటున్నానని అన్నారు. కేవలం తమ ఓటు బ్యాంకును కాపాడుకునేందుకే రామకృష్ణ మిషన్, భారత్ సేవాశ్రమ్ సంఘ్ సాధువులకు వ్యతిరేకంగా మమతా బెనర్జీ ఇటీవల కామెంట్లు చేశారని మోదీ తప్పుపట్టారు. పశ్చిమబెంగాల్‌లో పౌరసత్వ సవరణ చట్టాన్ని (సీఏఏ) అమలు చేసేది లేదని మమత చెబుతున్నారని, అయితే సీఏఏ అమలును ఎవరూ ఆపలేరని, చట్టానికి ప్రజల నుంచి అసాధారణమైన మద్దతు ఉందని చెప్పారు. సీఏఏ అనేది ప్రజలకు పౌరసత్వం ఇచ్చే చట్టమే కానీ, ఊడలాక్కునే చట్టం కాదన్నారు. కేవలం ఓటు బ్యాంకు కోసం సీఏఏపై టీఎంసీ తప్పుడు సమాచారం ప్రచారం చేస్తూ ప్రజలను భయపెడుతోందని వివరించారు. ఇకపోతే అవినీతిరహిత పాలన అందిస్తున్నందుకు ప్రతిపక్ష నేతలు తనపై కోపం పెంచుకున్నారని ప్రధాని మోదీ అన్నారు. దేశంలో మళ్లీ అవినీతి రాజ్యం తెచ్చేందుకు తనను ప్రధాని పదవి నుంచి దింపేయాలని కుట్రలు పన్నుతున్నట్లు మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మంగళవారం జార్ఖండ్‌లోని దుమ్కాలో జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు. 'జార్ఖండ్‌లోని జేఏఎం ప్రభుత్వం అనేక కుంభకోణాలు చేసి డబ్బు సమకూర్చుకుంటోంది. జేఎంఎం, కాంగ్రెస్, ఆర్జేడీబహిరంగంగా నన్ను బెదిరిస్తున్నాయి. మోదీని తొలగించి మళ్లీ స్కాంలు చేయాలనుకుంటున్నారు. జేఎంఎం, కాంగ్రెస్‌లు జార్ఖండ్‌ను అన్ని విధాలుగా లూటీ చేస్తున్నాయి. ఇక్కడ చాలా అందమైన పర్వతాలు ఉన్నాయి. కానీ జార్ఖండ్‌లో బయటపడుతున్న నోట్ల పర్వతాల గురించే దేశం మాట్లాడుతోంది. జేఎంఎం, కాంగ్రెస్ వ్యక్తుల ఇళ్లల్లో నోట్లకట్టలు పట్టుబడుతున్నాయి. ఇంత డబ్బు మద్యం కుంభకోణం నుంచి, టెండర్ స్కాం నుంచి, మైనింగ్ స్కాం నుంచి వస్తోంది. ప్రతిపక్ష నేతలు సైనికుల భూమిని సైతం వదల్లేదు. భూములను లాక్కోవడానికి వారు తమ తల్లిదండ్రుల పేర్లను మార్చుకున్నారు. రాష్ట్రంలో పేదలు, గిరిజనుల భూములు కబ్జా అయ్యాయి. వీరి చెర నుంచి జార□ండ్‌కి విముక్తి లభించాలి'అని మోదీ వ్యాఖ్యానించారు.ముస్లిం రిజర్వేషన్ అంశంపై ప్రతిపక్షాలపై విరుచుకుపడిన మోదీ తాను జీవించి ఉన్నంత కాలం ఓబీసీల రిజర్వేషన్లను లాక్కోలేరని అన్నారు. 'ఇండియా కూటమి నేతలు ముస్లింలకు మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇస్తారు. మోదీ జీవించి ఉన్నంత కాలం గిరిజనులు, దళితులు, వెనకబడిన తరగతుల రిజర్వేషన్లను లాక్కోలేరు. హిందూ, ముస్లిం అంశం తీసుకొచ్చి నాపై అనవసర ఆరోపణలు చేస్తున్నారు. కమలంపై ఎంత బురదజల్లితే అంత వికసిస్తుంది' అని మోదీ పేర్కొన్నారు. జూన్ 1న చివరి దశ లోక్‌సభ ఎన్నికలు జరగనుండగా.. ఫలితాలు జూన్ 4న వెలువడనున్నాయి.

# నిజామాబాద్ జిల్లాలో ఆపరేటర్ బరితెగింపు

- స్కానింగ్ కు వచ్చే మహిళలపై వికృత చేష్టలు
- న్యూడ్ ఫొటోలు, వీడియోలతో బెదిరింపు
- తన మాట వినకుంటే సోషల్ మీడియాలో ప్రత్యక్షం
- బాధిత మహిళ పోలీసులకు ఫిర్యాదు
- రంగంలోకి దిగిన పోలీసులు, కేసు నమోదు

**నిజామాబాద్, ప్రజానావ:** నిజామాబాద్ జిల్లా అయ్యప్ప స్కానింగ్ సెంటర్ ఆపరేటర్ బరి తెగించారు. స్కానింగ్ సెంటర్‌కు వచ్చే మహిళలపై వికృత చేష్టలు చేయడం మొదలు పెట్టాడు. స్కానింగ్ కు వచ్చే మహిళలు, యువతుల న్యూడ్ ఫోటోలు, వీడియోలను వారి తెలియకుండా చిత్రీకరించేవాడు. అతని కామానికి పసిగట్టలేని మహిళలు, యువతులు స్కానింగ్ చేస్తున్నాడు అనుకునేవారు. డాక్టర్ స్కానింగ్ రాసాడు.. స్కానింగ్ సెంటర్ కు వెళ్లామా.. తీసుకున్నామా.. వైద్యుడి దగ్గర చెకప్ చేయించుకుని మందులు తీసుకుందామా.. అనే అలోచనలోనే ఉంటారు. అలాంటి వారిని టార్గెట్ చేసి, స్కానింగ్ సెంటర్ ఆపరేటర్ తన వికృత బుద్దిని చూపించుకున్నాడు. యువతుల, మహిళల న్యూడ్ ఫోటోలు తీసి వారికి చూపించడం మొదలు పెట్టాడు. దీంతో భయంతో మహిళలు అతని వద్దకు వెళ్లేవారిపై తన కామాన్ని తీర్చుకునేవాడు. అలా కొద్దిరోజులుగా తన వ్యవహారం కొనసాగించాడు.తన మాట వినకుంటే వారి సోషల్ మీడియాలో వైరల్‌గా ఫోటోలు పెట్టి ఇంకా వీడియోలు కూడా వున్నాయంటూ బెదిరించేవాడు. అయితే ఓ మహిళకు ఫోన్ ఇతని వద్దనుంచి ఫోన్ కాల్ వచ్చింది. నీ ఫోన్ చెక్ చేస్కో అంటూ మాట్లాడాడు. తన ఫోన్ చెక్ చేసుకున్న మహిళ షాక్ కు గురైంది. తన న్యూడ్ ఫోటోలు రావడంతో భయాందోళనకు గురైంది. అయితే మళ్లీ స్కానింగ్ సెంటర్ ఆపరేటర్ నుంచి కాల్ రావడం ఆమెను తను చెప్పినట్లు చేయాలని బెదిరించాడు. ఈ విషయం ఎవరికి చెప్పకూడదని చెప్తే వీడియోలు కూడా బయట పెడతానని చెప్పాడు. అయితే బాధిత మహిళ పోలీసుకు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఫోటోలు వైరల్ గా మారడంతో న్యూడ్ ఫోటో ల చిత్రీకరణపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయ్యప్ప స్కానింగ్ సెంటర్‌కు నోటీసులు జారీ చేశారు. వివరణ ఇవ్వాలని జిల్లా వైద్య అధికారికి ఆదేశాలు జారీ చేశారు. ఈ వ్యవహారం నిజామాబాద్ లో చర్చకు దారితీసింది. స్కానింగ్‌కు వెళ్లాలంటే మహిళలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

## చిన్నారులను విక్రయిస్తున్న

# అంతర్రాష్ట్ర ముఠా

- పక్కా సమాచారంతో 16 మంది చిన్నారులకు రక్షణ
- ఆర్ఎంపీ డాక్టర్ సహా ఇద్దరి అరెస్టు

**హైదరాబాద్, ప్రజానావ :** చిన్నారులను విక్రయిస్తున్న అంతర్‌రాష్ట్ర ముఠాను రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ముఠా నుంచి 16 మంది చిన్నారులను కాపాడారు. వీరిలో కొందరు ఇతర రాష్ట్రాలకు చెందిన పిల్లలు ఉన్నట్టు గుర్తించారు. ఇటీవల మేడిపల్లిలో చిన్నారి విక్రయంతో ముఠా వ్యవహారం వెలుగులోకి వచ్చింది. నాలుగు రోజుల క్రితం పీర్జాదిగూడలో రూ.4.50లక్షలకు ఆర్ఎంపీ డాక్టర్ శోభారాణి శిశువును విక్రయించారు. ఆమెకు సహకరించిన మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేయడంతో ముఠాగుట్టు రట్టయింది. మొత్తం 16 మంది చిన్నారులను ఈ ముఠా విక్రయించినట్టు నిర్ధరించారు. కేసు వివరాలను రాచకొండ సీపీ తరుణ్ జోషి మంగళవారం విరీడియాకు వెల్లడిరచారు. 'ఈ రాకెట్‌తో సంబంధం ఉన్న ఏజెంట్లు, సబ్ ఏజెంట్లు మొత్తం ఎనిమిది మందిని అరెస్టు చేశాం. ఇటీవల మేడిపల్లిలో శోభారాణి, సలీం, స్వప్నలను అరెస్టు చేశాం. వారిని అరెస్టు చేసిన సమయంలో ఇద్దరు చిన్నారులను రక్షించాం. సంతానం లేని వారికి పిల్లలను విక్రయిస్తున్నట్టు గుర్తించాం. దిల్లీ, పుణె నుంచి చిన్నారులను తీసుకొచ్చి అమ్ముతున్నట్టు దర్యాప్తులో తేలింది. దిల్లీ, పుణెలో ఉన్నవారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందం వెళ్లింది. తల్లిదండ్రుల నుంచి రూ.50వేలకు కొనుగోలు చేసి.. రూ.5.50 లక్షల వరకు చిన్నారులను విక్రయిస్తున్నారు' అని రాచకొండ సీపీ తెలిపారు.

# రారెత్తిస్తున్న ఎండలు..

- నిప్పులు కక్కుతున్న భానుడు
- దేశ రాజధాని ఢిల్లీలో 48 డిగ్రీల ఉష్ణోగ్రత
- 7 రాష్ట్రాలకు రెడ్ అలర్ట్ జారీ
- జూన్ నుంచే భారీగా వర్షాలు
- రుతుపవనాల రాకతో ముందస్తుగా వానలు
- భారత వాతావరణ శాఖ వెల్లడి



**న్యూఢిల్లీ, మే 28 :** దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఎండలు తారెత్తిస్తున్నాయి. ఉదయం నుంచే భానుడు భగభగమండిపోతున్నాడు. ఇంట్లో నుంచి బయటకు రావాలంటేనే హడలెత్తిపోతున్నారు. సూర్యుడు సుర్రుమంటున్నాడు. ఒకవైపు వేడి.. ఇంకోవైపు ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. ఇక పిల్లలు, వృద్ధులు ఎండివేడిమికి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. పలు రాష్ట్రాల్లో భారీ స్థాయిల్లో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దేశ రాజధాని ఢల్లీలో 48 డిగ్రీల ఉష్ణోగ్రత నమోద్కెంది. దీంతో రాజధానిలో ప్రజలు హడలెత్తిపోతున్నారు. తాజా ఉష్ణోగ్రతల నేపథ్యంలో 7 రాష్ట్రాలకు కేంద్ర వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాజస్థాన్, పంజాబ్, హర్యానా, చండీఘర్, ఢల్లీ, వెస్ట్ ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో వచ్చే ఐదు రోజుల పాటు రెడ్ అలర్ట్ జారీ చేసింది. విదర్భ, ఈస్ట్ ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, బీహార్, జార?ండ్, ఒడిశా రాష్ట్రాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని స్పష్టం చేసింది.విదర్భలో రాబోయే 5 రోజులు పొడి వాతావరణం ఉంటుందని.. మరి కొన్ని నగరాలు 45 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతను నమోదవుతాయని వాతావరణ శాఖ తెలిపింది. విదర్భలో 47.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోద్కెంది. నాగ్‌పూర్‌లో 45.6 డిగ్రీల సెల్సియస్‌ను తాకింది. గత పదేళ్లలో ఈ స్థాయిలో ఉష్ణోగ్రత నమోదు కావడం ఇదే. అకోలా, అమరావతి, యావత్మాల్‌లో ఉష్ణోగ్రతలు దాదాపు 45 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా సాధారణ రుతుపవనాలు ముందే వస్తున్నాయి.. దీని వల్ల ఎక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖతెలిపింది. ఉత్తర, ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని రాష్ట్రాల్లో రుతుపవనాల ప్రభావం తక్కువగా ఉండవచ్చని ఐఎండీ అధికారులు చెప్పుకొచ్చారు. జూన్, సెప్టెంబర్ మధ్య దేశవ్యాప్తంగా సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే, జమ్మూ కాశ్మీర్, లడఖ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లోని గంగా ప్రాంతం, దక్షిణ ఛత్తీస్‌గఢ్, ఈశాన్య రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాల్లో సాధారణ వ ర్షపాతం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని చీఫ్ చెప్పారు. కాగా, జూన్- సెప్టెంబర్ మధ్య సగటు (ఎల్‌పీఏ)లో 106 శాతం వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండి చీఫ్ మృత్యుంజయ్ మహపాత్ర తెలిపారు. ఢల్లీ, హర్యానా, రాజస్థాన్, పంజాబ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్ సహా వాయువ్య భారతదేశంలో సాధారణ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఇక, వర్షాధార వ్యవసాయ రంగంలో కూడా సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఇందులో రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, జార?ండ్, ఒడిశా రాష్ట్రాలు ఉన్నాయి.జూన్ 1 నుంచి సెప్టెంబర్ 30వ తేదీ మధ్య దేశం మొత్తం 87 సెంటీ మీటర్ల సగటు వర్షపాతం నమోదు అవుతుందని ఐఎండీ చీఫ్ మహాపాత్ర చెప్పారు. మధ్య భారతం, దక్షిణ ద్వీపకల్పంలో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. నైరుతి రుతుపవనాలు దక్షిణ, తూర్పు మధ్య బంగాళాఖాతంలోని చాలా ప్రాంతాలకు విస్తరించాయని పేర్కొన్నారు. రాబోయే ఐదు రోజులలో రుతుపవనాలు దక్షిణ అరేబియా సముద్రంలోని మరికొన్ని ప్రాంతాలు, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరిలోని కొన్ని ప్రాంతాల్లో ఈశాన్య రాష్ట్రాలలోకి ప్రవేశించడానికి అనుకూలమైన పరిస్థితులు ఏర్పాడుతాయి.



# కేజ్రీవాల్‌కు సుప్రీం షాక్

## బెయిల్ పొడిగింపు అభ్యర్థన తిరస్కరణ

**న్యూఢిల్లీ, మే 28 :** ఢిల్లీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్‌కు సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. తనకు మరో వారం రోజుల పాటు మధ్యంతర బెయిల్ గడువు పొడిగించాలని కేజీవ్రాల్ పెట్టుకొన్నఅత్యవసర పిటిషన్‌ను సుప్రీంకోర్టు వెకేషన్ బెంచ్ తోసిపుచ్చింది. జస్టిస్ జేకే మహేశ్వరి, కేవీ విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం.. కేజీవ్రాల్ పిటిషన్‌ను పరిశీలించి ఈ నిర్ణయం తీసుకుంది. అయితే ఈ పిటిషన్‌పై తదుపరి ఆదేశాల కోసం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్‌కు పంపుతున్నట్లు వెకేషన్ బెంచ్ ఈ సందర్భంగా స్పష్టం చేసింది. మద్యం కుంభకోణం కేసులో మనిలాండరింగ్ వ్యవహారంలో సీఎం కేజీవ్రాల్‌ను ఈ ఏడాది మే 21వ తేదీన ఈడీ అరెస్ట్ చేసింది. అనంతరం ఆయన తీహాడ్ జైలుకు తరలించింది. అయితే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తన పార్టీ తరఫున ప్రచారం నిర్వహించు కోవాలంటూ ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఈ నేపథ్యంలో మే 10వ తేదీ కేజీవ్రాల్‌కు కండిషన్లతో కూడిన మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఆ క్రమంలో జూన్ 2వ తేదీన మళ్లీ లొంగిపోవాలని కేజీవ్రాల్‌కు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయితే తనకు అనారోగ్య సమస్యలు ఉన్నాయని.. దీంతో తనకు మరో వారం రోజుల బెయిల్ పొడిగించాలంటూ కేజీవ్రాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జస్టిస్ జేకే మహేశ్వరి, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన వెకేషన్ బెంచ్ పై విధంగా స్పందించింది.

# మళ్లీ పెరిగిన బంగారం ధరలు

## తగ్గినట్లే తగ్గి మరోమారు పరుగులు

**హైదరాబాద్, ప్రజానావ:** బంగారం కొనుగోలుదారులకు షాకింగ్ న్యూస్. గత వారం రోజులుగా కాస్త తగ్గుముఖం పట్టిన పసిడి ధరలు.. మళ్లీ పెరుగుతున్నాయి. వరుసగా రెండోరోజు బంగారం ధరలు భారీగా పెరిగాయి. మంగళవారం (మే 28) 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ.200 పెరగ్గా.. 24 క్యారెట్లపై రూ.220 పెరిగింది. ఈరోజు బులియన్ మార్కెట్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,850గా ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.72,930 వద్ద కొనసాగుతోంది. తెలుగు రాష్ట్రాల్లో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.66,850 కాగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,930గా నమోదైంది. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,000గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.73,080గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.66,850 కాగా.. 24 క్యారెట్ల ధర రూ.72,930గా నమోదైంది. బెంగళూరు, కోల్‌కతా, కేరళలలో 22 క్యారెట్ల ధర రూ.66,850 కాగా.. 24 క్యారెట్ల ధర రూ.72,930గా నమోదైంది. మరోవైపు నేడు వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. కిలో వెండిపై ఏకంగా రూ.3,500 పెరిగింది. మంగళవారం ఢిల్లీలో కిలో వెండి ధర రూ.96,500 కాగా.. ముంబైలో రూ.96,500గా ఉంది. చెన్నైలో కిలో వెండి రూ.1,01,000లుగా నమోదవగా.. అత్యల్పంగా బెంగళూరులో రూ.93,250గా ఉంది.



# నిబంధనల మేరకే అనుమతి

- కొత్త మద్యం బ్రాండ్లకు సంబంధించి తమ వద్దకు ఎటువంటి దరఖాస్తులు రాలేదు
- అనుమతులిచ్చే ప్రక్రియ బేవరేజెస్ కార్పొరేషన్ పరిధిలోనే ఉంటుంది
- వాస్తవవాలు తెలుసుకోకుండానే కొన్ని పత్రికలు అసత్య వార్తలు ప్రచురించాయి
- ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**ఖైరతాబాద్, ప్రజానావ:** నియమ నిబంధనల మేరకే సోమ్ డిస్టిలరీస్ కంపనీ తమ ఉత్పత్తులను తెలంగాణ బేవరేజ్ కార్పోరేషన్ కు సరఫరా చేసేందుకు అనుమతినిచ్చిందని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. కొత్త మద్యం బ్రాండ్లకు సంబంధించి తమ వద్దకు ఎటువంటి దరఖాస్తులు రాలేవని గతంలో ఓ ప్రెస్ మీట్ సందర్భంగా తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నట్లు మంత్రి చెప్పారు. ఆ ఫైల్ తన వద్దకు రాలేదని, ఇప్పుడు ఉన్న ప్రోసీజర్ ప్రకారమే నిర్ణయాలు తీసుకునే అధికారం బెవరేజ్ కార్పోరేషన్ కు ఉందని.. ఈ నేపథ్యంలోనే సోమ్ డిస్టిలరీస్ కు తమ ఉత్పత్తుల సరఫరాకు అమమతిని చ్చారని మంత్రి వెల్లడించారు. బేవరేజ్ కార్పోరేషన్ రోజువారీ కార్యకలాపాలు తమ దృష్టికి రావని వాస్తవవాలను తెలుసుకోకుండానే కొన్ని పత్రికలు అసత్య వార్తలను ప్రచురించాయని మంత్రి అన్నారు. రాష్ట్రంలో హెూల్‌సేల్ మద్యం సరఫరాకు కొత్త బ్రాండ్లకు అనుమతులు ఇచ్చే ప్రక్రియ తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ పరిధిలో ఉంటుందని.. డిమాండ్– సప్లయ్ ను బట్టి కొత్త కంపెనీలకు అనుమతులు మంజూరు చేస్తుందని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రెండు దశాబ్దాలుగా సోమ్ డిస్టిలరీస్ తమ ఉత్పత్తులను విక్రయిస్తుందని.. దేశ వ్యాప్తంగా 22 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని ఐఎంఎఫ్ఎల్ సరఫరాదారుగా ఉందని చెప్పారు. ఇప్పటికే ఉన్న ఎక్సైజ్ పాలసీ ప్రకారమే బెవరేజ్ కార్పోరేషన్ లిమిటెడ్ ఎండీ.. సామ్ డిస్టిలరీస్ తో పాటు ఇతర కంపెనీలకు మద్యం సరఫరాకు అనుమతులిచ్చారని తెలిపారు. ఎక్కడా కూడా నిబంధనల ఉల్లంఘన జరగ లేదని స్పష్టం చేశారు.

### బీఆర్ఎస్ హయాంలోనూ ఇలాగే..

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాలుగేళ్ల క్రితం కొత్త బ్రాండ్లకు అనుమతులు ఇచ్చిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2020–2021 సంవత్సరంలో 50 లిక్కర్ బ్రాండ్లు, 5 బీర్ బ్రాండ్ల కంపెనీలకు, 2021–2022లో 75 లిక్కర్ బ్రాండ్లు, 8 బీర్ బ్రాండ్ల కంపెనీలకు, 2022–2023లో 122 లిక్కర్ బ్రాండ్లు, 11 బీర్ బ్రాండ్ల కంపెనీలకు, 2023–2024లో 41 లిక్కర్ బ్రాండ్లు, 9 బీర్ బ్రాండ్ల కంపెనీలకు అనుమతులు ఇచ్చిందని అన్నారు. గతంలో కూడా బెవరేజ్ కార్పోరేషన్ లిమిటెడ్ కొత్తగా మద్యం కంపెనీలకు ఇలానే అనుమతులు ఇచ్చిందని, ఆ ప్రోసీజర్ ప్రకారమే తాము అప్రూవల్ ఇచ్చామని% దురుద్దేశపూర్వకంగా కొన్ని వార్త పత్రికలు తప్పుడు వార్తలను ప్రచురించాయని వెల్లడించారు. మొత్తం ఐఎంఎఫ్ఎల్/బీర్ల తయారీ, సప్లయ్ చైన్ 97.44% విదేశీ కంపెనీలే ఆక్రమించాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మన దేశానికి చెందిన సోమ్ డిస్టిలరీకి మద్యం సరఫరాకు అనుమతులు ఇవ్వడాన్ని రాజకీయం చేస్తున్నారని మంత్రి తెలిపారు. దీన్ని కూడా బీఆర్ఎస్ నాయకులు రాజకీయం చేయడం విడ్డూరంగా ఉందని, ఇలాంటి అసంబద్ధమైన దుష్ప్రచారాలను ప్రచారం చేయడం మానుకోవాలని కోరారు. ఇలాంటి నిరాధార ఆరోపణలు ప్రచారం చేస్తూ.. ప్రజల విలువైన సమయాన్ని వృథా చేయవద్దని సూచించారు.

# ఐ డోంట్ కేర్!

- షేక్‌పేట్ మండల పరిధిలో ఆగని భూకబ్జాలు
- ఎన్ని కేసులు పెట్టినా పట్టించుకోని కబ్జారాయుళ్లు
- వరుసగా ఎన్నికలు రావడంతో మరింత రెచ్చిపోయిన కేటుగాళ్లు
- తలలు పట్టుకుంటున్న అధికార యంత్రాంగం

**ప్రభుత్వ భూమి అయితే మాకేంటి? మా కంట పడితే అది అక్రమమైనా.. సక్రమమైనా 'ఐ డోంట్ కేర్' అంటున్నారు కబ్జాదారులు. ఎక్కడెక్కడ ప్రభు త్వ భూమలున్నాయో తెలుసుకొని మరీ అందినకాడికి దోచుకుంటున్నారు. ఇందులో కొందరు అమాయక ప్రజలను మోసం చేసి రూ.లక్షల్లో వారి వద్ద నుంచి వసూలు చేస్తుండగా.. మరికొందరూ దర్జాగా నిర్మాణాలు చేపట్టా రు. ఇంత ధైర్యంగా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపట్టడంపై స్థానికులే ఆశ్చర్యపో తున్రు. ఇదంతా షేక్‌పేట్ మండల పరిధిలో షరా మాములుగా మారింది. వరుసగా ఎన్నికలు రావడంతో అధికార యంత్రాంగం ఎన్నికల పనుల్లో నిమగ్నమవ్వగా.. ఇదే అదనుగా భావించిన కబ్జారాయుళ్లు నాటి నుంచి ఇప్పటి వరకు చెలరేగిపోతున్నారు. ఇప్పటికే ఎమ్మార్వో అధికా రులు కొంతమందిపై కేసు పెట్టినా కబ్జాలు మాత్రం ఆగడం లేదు. ఒకరిపై కేసు పెడితే పదిమందికి పైగా కబ్జాకు యత్నించడం గమనార్హం.**



**ఖైరతాబాద్, ప్రజానావ:** షేక్‌పేట్ పరిధిలో జూబ్లీహిల్స్ డివిజన్ ఫిల్మ్ నగర్ లో ఎప్పుడో ఏర్పడ్డ బాలరెడ్డి నగర్, వినాయక్ నగర్ పాటు జూబ్లీహిల్స్ డివిజన్ లోని ఫిల్మ్ నగర్ లో బాల రెడ్డి నగర్, పర్వతంజనేయ స్వామి గుడి దగ్గర ఉన్న ప్రభుత్వం స్థలాలపై గత ప్రభుత్వంలో ఉన్న కొంతమంది నేతల కన్ను ఈ భూమిపై పడింది. అనుకున్నదే తడవుగా భూమిని చదును చేసి 50 గజాలకు చొప్పును ఒక ప్లాట్ వేసి అత్త సొమ్ము అల్లుడు దానం చేసి నట్లు అమ్మకాలకు తెర తీశారు. ఇంకొందరైతే ఏకంగా పెద్ద పెద్ద భవంతులను సైతం నెలల వ్యవధిలో నిర్మించారు. ఇక్కడ అసలు విషయం ఏంటంటే కొందరు భూకబ్జా రాయుళ్లు రోడ్డు వైండింగ్‌లో తమ భూములు కోల్పో యమంటూ ఏకంగా దొంగ పత్రాలు సృష్టించి మరీ ప్రభు త్వ భూములను దర్జాగా కొల్లగొట్టడం గమనార్హం. గత ప్రభుత్వంలోని కొందరి పెద్దల హస్తం లేనిదే సదరు కబ్జారాయుళ్లు ఇంత బరి తెగించరని స్థానికులు బహిరం గంగానే విమర్శిస్తున్నారు. ఇప్పటికే నాలుగుసార్లు.. భూ ఆక్రమణలపై స్థానికులు పెద్ద ఎత్తున ఉన్నతా ధికారులకు ఫిర్యాదు చేయడంతో ఇప్పటికే ప్రభుత్వం స్థలాల్లోని అక్ర మ నిర్మాణాలను కూల్చివేయించగా. ఆ మరునాడే మళ్లీ పనులను ప్రారంభిస్తున్నారు. దీంతో అధికారుల తీరుపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. కూల్చివేసిన స్థలంలో ఇవి ప్రభుత్వ భూములంటూ ఎందుకు హెచ్చరిక బోర్డులను పెట్టడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### అలా వెళ్లగానే ఇలా నిర్మాణాలు..

గతంలో ఇదే విషయమై అధికారులు దృష్టికి రావడంతో బల్దియా కమిషనర్ రోనాల్డ్ రోస్, షేక్ పేట మండల రెవెన్యూ అధికారులతో కలిసి ఆ ప్రాంతాన్ని సందర్శించారు. అప్పటికే అక్కడ చేపట్టిన అక్రమ నిర్మాణాలు, గుడిసెలను రెవెన్యూ యంత్రాంగం కూల్చి వేసింది. ప్రభుత్వ స్థలాలు కబ్జా కాకుండా కాపాడాలని కమిషనర్ కిందిస్థాయి అధికారులకు ఆదేశాలిచ్చారు. అధికార యంత్రాంగం అక్కడి నుంచి వెళ్లిన మరుసటి రోజు కబ్జారాయుళ్లు మళ్లీ అక్రమ నిర్మాణాలు చేపట్టారు. ఎవరొచ్చినా ఐ డోంట్ కేర్ అంటూ తమ పని తాము చేసుకుంటున్నారు. మరోవైపు ప్రభుత్వ స్థలమని తెలియక కొనుగోలు చేసిన పలువురు అమాయక ప్రజలు లబోదిబోమంటున్నారు. ఇప్పటికైనా అధికారులు రూ.కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములు కాపాడుతారో లేదా తమకేం సంబంధం లేదనట్లుగా ఉంటారో వేచి చూడాలి.







# నేనేమైనా తీవ్రవాదినా?

- ఫోన్ ట్యాపింగ్ నీచమైన చర్య
- కేసీఆర్, కేటీఆర్, హరీశ్ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు
- ఫోన్ ట్యాపింగ్‌తో అత్యంత దగ్గరి వ్యక్తిని దూరం చేసుకున్నా
- మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**మానకొండూర్, ప్రజానావ :** 'నా ఫోన్ ట్యాపింగ్ చేయడానికి నేనేమైనా తీవ్రవాదినా అని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ వలన తనకు అత్యంత దగ్గరి వ్యక్తి, తన పర్సనల్ అసిస్టెంట్ ని దూరం చేసుకున్నట్లు చెప్పారు. మంగళశారం ఆయన కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డీసీపీ రాధాకిషన్ ఫోన్ ట్యాపింగ్‌లో తన పేరు ఉందని చెప్పాడన్నారు. తన ఫోన్ ట్యాపింగ్ అయ్యిందని నిన్నటి నుంచి చాలా బాధపడ్డానని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌తో మాజీ ముఖ్యమంత్రి, కేటీఆర్, హరీశ్ రావు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని దుయ్యబట్టారు. ఫోన్ ట్యాపింగ్ నీచాతి నీచమైన చర్య అని మండిపడ్డారు.

### హైకోర్టుని ఆశ్రయిస్తా..

పదేండ్లు పాలించిన ముఖ్యమంత్రి ఫోన్ ట్యాపింగ్ వలన తెలంగాణ రాష్ట్రానికి అపవాదు తీసుకువచ్చాడని ఎమ్మెల్యే మండిపడ్డారు. బండి సంజయ్ ఫోన్ ట్యాపింగ్ జరిగిందని తెలిసినా.. ఇప్పటి వరకి స్పందించలేదని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ పై హైకోర్టుని ఆశ్రయిస్తానని చెప్పారు. సి విజిల్ యాప్లో ఇండ్లలో డబ్బులు ఉన్నాయని ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదన్నారు. తన భార్యతో మాట్లాడిన మాటలు కూడా ఫోన్ ట్యాపింగ్ వలన బహిర్గతం అయ్యాయని వాపోయారు. బీఆర్ఎస్ ఎన్ని కుట్రలు చేసినా చీత్కరించారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పై కేటీఆర్, హరీష్ రావులు ఎందుకు స్పందించడం లేదని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రశ్నించారు. మరోవైపు.. కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ, స్వచ్ఛతకు మారుపేరు కవ్వంపల్లి సత్యనారాయణ అని అన్నారు. నీచ రాజకీయాలు చేసి మరోసారి గద్దెనెక్కాలని కేసీఆర్ చూశారని.. కేసీఆర్ వచ్చాకనే వాట్సప్, ఫేస్ ఆప్ ద కాల్ ఎక్కువగా వాడారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీని రద్దు చేయాలని కోరారు.

## బైక్ సైలెన్సర్లు మారిస్తే
# క్రిమినల్ చర్యలు



### సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్

**సిరిసిల్ల, ప్రజానావ:** ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేసినా వాహనదారుడితో పాటు మార్పు చేసిన మెకానిక్‌పై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. జిల్లాలో గత నెల రోజుల వ్యవధిలో నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటుపై పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అధిక శబ్దం చేసే 86 ద్విచక్ర వాహన సైలెన్సర్లను గుర్తించారు. మరోమారు వినియోగించకుండా రోడ్ రోలర్ సాయంతో మంగళవారం సిరిసిల్ల బై పాస్ ప్రాంతంలో వీటిని ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరీత్యా నేరమని, శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా వ్యాప్తంగా తనిఖీలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. వాహనాలకు సైలెన్సర్ మార్పు చేసి శబ్ద కాలుష్యానికి కారణమవుతున్నా వారి సమాచారాన్ని సిరిసిల్ల ట్రాఫిక్ ఎస్ఐ 8712656441 , వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ 8712656440 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. జిల్లాలో నిబంధనలు విరుద్ధంగా వాహనాలకు సైరన్లు బిగిస్తే వాహనాలు సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా పోలీస్ సైరన్లు బిగించిన ఐదు వాహనాల యజమానులపై కేసులు నమోదు చేసి, వాహనాలు సీజ్ చేయడం జరిగిందన్నారు. ఎస్పీ వెంట డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సీఐ రఘుపతి, ట్రాఫిక్ ఎస్ఐ రమేశ్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఢిల్లీలో 58.69 శాతం పోలింగ్
### ఫైనల్ డేటా వెల్లడించిన ఈసీ

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో ఆరవ విడతలో భాగంగా లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరిగింది. మే 25న జరిగిన ఈ ఎన్నికల్లో రాజధాని వాసులు గతంలో కంటే తక్కువగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఆరో విడతలో ఓటర్ టర్నవుట్ డేటాను ఈసీ మంగళవారం వెల్లడించింది. గతంలో ఢిల్లీలో 60.52 శాతం ఓట్లు పోలైతే ప్రస్తుత ఎన్నికల్లో అది 58.69 శాతానికి తగ్గిపోయింది. ఇక్కడ అత్యధికంగా కన్హయ్యకుమార్, మనోజ్‌తివారీ తలపడిన ఈశాన్య ఢిల్లీలో 62.87 శాతం ఓట్లు పోలవడం గమనార్హం. కన్హయ్యకుమార్ కాంగ్రెస్ నుంచి ఈ ఎన్నికల్లో బరిలో నిలిచారు. ఢిల్లీలో కాంగ్రెస్, ఆప్ కూటమి, బీజేపీ మధ్య ద్విముఖ పోరు జరిగింది. ఢిల్లీలో మొత్తం ఏడు ఎంపీ సీట్లున్నాయి.

# ఆర్టీవో కార్యాలయాల్లో ఏసీబీ దాడులు

**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఆర్టీఓ కార్యాలయాల్లో, బోర్డర్ చెక్ పోస్ట్ లో ఏసీబీ అధికారులు ఏకకాలంలో దాడులు చేశారు. నల్గొండ, కరీంనగర్, మహబూబాబాద్, సిద్దిపేట, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని రోడ్డు రవాణా శాఖ కార్యాలయాలపై ముకుమ్ముడిగా అవినీతి నిరోధక శాఖ అధికారులు రైడ్స్ చేశారు. ఆర్టీఓ ఏజెంట్లును, ఆఫీసర్లు విచారిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట బోర్డర్ చెక్ పోస్ట్, ఆదిలాబాద్ జిల్లాలోని జైనథ్ మండలం బోరజ్ చెక్ పోస్టుల దగ్గర ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు కొనసాగుతుంది. మహబూబాబాద్ లోని రవాణా శాఖ కార్యాలయంలో పది మంది ఏజెంట్లను ఏసిబి అధికారులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఆర్టీఓ ఆఫీసులో పత్రాలను డిటేల్ గా పరిశీలిస్తున్నారు.



## ప్రజలపై రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలు ఉండాలి

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**గంభీరావుపేట, ప్రజానావ:** ప్రజలపై రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలు ఉండాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. మంగళవారం ఆయన రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో పర్యటించారు. అక్కడ జరిగిన శ్రీ రేణుక ఎల్లమ్మ సిద్ధోగంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ అమ్మవారి దీవెనలు, ఆశీస్సులతో సకాలంలో వర్షాలు కురిసి, పాడి పంటలు సమృద్ధిగా పండి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. అనంతరం గౌడ సంఘ సభ్యులు కేటీఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ రవీందర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సెస్ డైరెక్టర్ నారాయణరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్, మాజీ జడ్పీటీసీ నర్సాగౌడ్, నాయకులు దయాకర్ రావు, లక్ష్మణ్, సురేందర్ రెడ్డి, వెంకట్ యాదవ్, నాగరాజు గౌడ్, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాజిరెడ్డి, గౌడ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలి

### సిరిసిల్ల అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

**సిరిసిల్ల, ప్రజానావ:** ప్రత్యామ్నాయ పంటలో సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని రాజన్న సిరిసిల్ల అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్లో యాసంగి సీజన్ 2023-24 విత్తిన పైరు విస్తీర్ణములకు స్థిరీకరణ సమన్వయ సమావేశం నిర్వహించారు. మండల స్థాయిలో వివిధ అధికారులతో చర్చించి పంటల వారీగా స్థిరీకరించబడిన విస్తీర్ణం పరిగణలోకి తీసుకొని జిల్లాస్థాయి పైరు విస్తీర్ణములను తయారు చేయడం జరిగిందని అధికారులు వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ యాసంగి సీజన్ లో జిల్లాలో మొత్తం 1,78,574 ఎకరంలు సాగు జరిగిందని, ఇందులో అత్యధికంగా 97.8% మేర వరి పంట సాగు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత సీజన్లో భూగర్భ నీటివనుల ద్వారా 1,51,100 ఎకరాలకు, ఉపరితుల జల వనరుల ద్వారా 27,474 ఎకరాలకు సాగునీరు అందించడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లాలో రాబోయే వ్యవసాయ సంవత్సరంలో వరికి ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని, ఆయిల్ పామ్, పండ్ల పెంపకం, కూరగాయల సాగు మొదలగు వాటికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ సబ్సిడీలను రైతులకు వివరిస్తూ ప్రత్యామ్నాయ పంటల సాగు అధికంగా జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, జిల్లా హార్టికల్చర్ సెరికల్చర్ అధికారి జ్యోతి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆదిని కలిసిన కాంగ్రెస్ నేతలు



**వేములవాడ, ప్రజానావ:** దుబాయి పర్యటన విజయవంతంగా ముగించుకొని వేములవాడ కు తిరిగి వచ్చిన సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్‌ను మంగళవారం కాంగ్రెస్ నేతలు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్‌కు కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మిరియాల్ కర్ శ్రీనివాస్, జిల్లా నాయకులు గూడ సిద్దిరెడ్డి, బండారి బాల్ రెడ్డి, రామలక్ష్మణ పల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు పాక చంద్రమౌళిలు కండువాలు కప్పి అభినందలు తెలిపారు.

## నాటు తుపాకుల కలకలం

### మూడు తుపాకులు స్వాధీనం

**పీఏపల్లి, ప్రజానావ:** నల్గొండ జిల్లా పీఏ పల్లి మండలం గణపురం నుంచి గుడిపల్లికి వెళ్లే దారిలో గణపురం శివారు పెద్దమ్మతల్లి దేవాలయంలో మూడు నాటు తుపాకులను దాచి ఉంచినట్టు దేవాలయ పూజారి పోలీసులకు సమాచారం ఇచ్చారు. నాటు తుపాకులు దాచి స్థలాన్ని స్థానిక ఎస్సై నర్సింహులు పరిశీలించారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఉన్న నాటు తుపాకులను పంచుల సమక్షంలో ఎస్సై పంచనామా జరిపారు. తుపాకులను స్వాధీన పరిచి వాటిని దాచిన వ్యక్తులపై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నర్సింహులు తెలిపారు.




## పెళ్లి రోజు కదా అని
# ఫ్యామిలీతో కలిసి రెస్టారెంట్‌కు..

- మండి బిర్యాని ఆర్డర్
- ఒకరి తర్వాత ఒకరికి వాంతులు, విరోచనలు
- ఆస్పత్రికి తరలించిన కుటుంబసభ్యులు
- రూ.వెయ్యి బిర్యాని తింటే.. ఆస్పత్రిలో కట్టిన బిల్లు రూ.లక్ష
- రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో ఘటన



**రంగారెడ్డి బ్యూరో, ప్రజానావ:** పెళ్లి రోజు కదా అని హెూటల్‌కు వెళ్లి బిర్యాని తినడమే ఆ కుటుంబం చేసిన పాపమైంది. సరదాగా మండి బిర్యాని తింటే.. హెూటల్ లో సరైన నాణ్యత ప్రమాణాలు వాడకపోవడం వల్ల కాస్త ఫుడ్ పాయిజనింగ్‌కు దారి తీసింది. ఒకరి తర్వాత ఒకరు వాంతులు, విరోచనాలు చేసుకుని ఆస్పత్రిలో చేరేలా చేసింది. వాళ్లు తిన్నది వెయ్యి రూపాయల బిర్యానీ అయింతే.. ఆస్పత్రిలో లక్ష రూపాయలు కట్టే పరిస్థితి తీసుకొచ్చింది. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. షాద్‌నగర్ మండలం అప్పరెడ్డిగూడ గ్రామంలో కావలి నరేందర్ నివసిస్తున్నాడు. ఈ నెల 22న తన పెళ్లి రోజు కావడంతో కుటుంబసభ్యులతో కలిసి షాద్‌నగర్‌లోని సాయిబాబా ఫ్యామిలీ రెస్టారెంట్‌కు వెళ్లాడు. అక్కడ అందరూ కలిసి మండి బిర్యాని తిన్నారు. కాసేపు అక్కడే సరదాగా గడిపి రాత్రికి ఇంటికి చేరుకున్నారు. అయితే ఇంటికి వెళ్లాక ఒకరి తర్వాత అస్వస్థతకు గురయ్యారు. అందరికీ వాంతులు, విరేచనాలు అయ్యాయి. దీంతో నరేందర్‌తో పాటు అతని భార్య మంగమ్మ, కుటుంబసభ్యులు దీక్షిత, తన్విక, అనిరుధ్, అభిలాష్, జ్యోత్స్న, సాయి శ్రీకర్ సహా మొత్తం ఎనిమిది మందిని శంషాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారందరూ అక్కడే చికిత్స పొందుతున్నారు. వీరిలో రేందర్‌కు రక్తపు వాంతులు, విరేచనాలు కావడంతో ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. కాగా, వారికి పరీక్షలు నిర్వహించిన వైద్యులు కలుషిత ఆహారం తినడం వల్లే అనారోగ్యం పాలయ్యారని తెలిపారు. దీనిపై కుటుంబసభ్యులు ఆందోళన చెందుతున్నారు. వెయ్యి రూపాయలు ఖర్చు చేసి బిర్యాని తింటే.. ఆస్పత్రిలో లక్ష రూపాయల బిల్లు అయ్యిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.







# బిర్యానీ తిని ప్రాణాలు విడిచిన మహిళ

- కేరళలోని త్రిసూర్ జిల్లాలో ఘటన
- అదే రెస్టారెంట్‌లో బిర్యానీ తిన్న 178 మందికి ఫుడ్ పాయిజన్





**త్రిసూర్:** కేరళలో ఘోరం జరిగింది. ఇష్టంగా తిన్న బిర్యానీ ఓ మహిళ ప్రాణాలు తీసింది. త్రిసూర్ జిల్లాలోని పెరింజనం పట్టణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానిక రెస్టారెంట్‌లో బిర్యానీ తిన్న సుమారు 178 మందికి ఫుడ్ పాయిజనింగ్ అయ్యింది. వారిలో ఒక మహిళ ప్రాణాలు కోల్పోయింది. కుటిలక్కడవ్‌కి చెందిన నుసైబా (56) బిర్యానీ తిన్న తర్వాత తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆమెను స్థానికంగా ఉన్న ఆరోగ్య కేంద్రానికి, అక్కడి నుంచి ఇరింజలకుడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆ తర్వాత మెడికల్ కాలేజీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ నుసైబా మంగళవారం మరణించారు. ఆమె మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. మరణానికి కారణాలపై శాస్త్రీయ పరిశోధన జరగనుంది. ఫుడ్ పాయిజన్ అయిందన్న అనుమానంతో పోలీసులు, ఆరోగ్య శాఖ అధికారులు, ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ ప్రతినిధులు, పంచాయతీ అధికారులు, పోలీసులతో కలిసి రెస్టారెంట్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ ఘటనపై స్థానిక అధికారులు స్పందించి రెస్టారెంట్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అపరిశుభ్రతతో హెూటల్ నిర్వహిస్తున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గుర్తించారు. ఈ విషయంపై కయపమంగళం పోలీస్‌స్టేషన్, పెరింజనం పట్టణ పంచాయతీలో ఫిర్యాదు చేశారు. ఫుడ్ పాయిజనింగ్ కారణంగా ఆస్పత్రిలో చేరిన వారిని కలుసుకుని సమాచారాన్ని సేకరించారు. రెస్టారెంట్‌లోని మయోనీస్, కేరళలో ప్రసిద్ధి చెందిన బిర్యానీ లాంటి యెమెన్ వంటకం 'కుజి మండి' తినడంవల్లే మహిళ మరణించినట్లు బాధితులు ఆరో పిస్తున్నారు. బాధితు ల్లో ఎక్కువ మంది పెరింజనం, కయపమంగ ళానికి చెందినవారే.

### 2023లోనే మయోనీస్‌పై నిషేధం

కేరళ ప్రభుత్వం ఫుడ్ పాయిజనింగ్ కేసుల కారణంగా 2023 జనవరిలో రాష్ట్రవ్యాప్తంగా రెస్టారెంట్లలో గుడ్లతో తయారు చేసిన మయోనీస్‌ను నిషేధించింది. అప్పట్లో కాసర్‌గోడ్‌కు చెందిన అంజు శ్రీపార్వతి అనే 20 ఏళ్ల యువతి రెస్టారెంట్‌లో మండి తిని మరణించడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు పెరింజనంలో తాజా ఘటన చోటుచేసుకుంది.

## లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలి

### వ్యవసాయ అధికారి ప్రణీత

**బోయినిపల్లి, ప్రజానావ:** రైతులు లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసే సమయంలో దుకాణం నుంచి రశీదు తప్పకుండా తీసుకోవాలని వ్యవసాయ అధికారి ప్రణీత సూచించారు. మంగళవారం ఆమె ఏఈఓలు శ్రీదేవి, రవళి, సాహితి, అనూషలతో కలిసి రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలోని అనంతపల్లి, గుండన్నపల్లి, రత్నంపేట, మల్లాపూర్, వెంకట్రావుపల్లి గ్రామాల్లో రైతులకు విత్తనాల కొనుగోలు విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లూజుగా ఉన్న సంచుల్లో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయవద్దని, విత్తన ప్యాకెట్ ను, బిల్లుని, పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవాలన్నారు. వరిలో అడుగు మందుగా కాంప్లెక్స్ ఎరువుల కంటే డీఏపీ వాడితే ఎక్కువ లాభాలు ఉంటాయని సూచించారు. ఆయిల్ పామ్ పంట సాగు, రాయితీ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.





# కృతిశెట్టితో కలసి.. మనమే అంటున్న శర్వానంద్

టాలీవుడ్ హీరో శర్వానంద్ నటిస్తోన్న తాజా చిత్రం మనమే. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ఽూరజీసలిజీ35గా తెరకెక్కుతోంది. కృతిశెట్టి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ నుంచి వెడ్డింగ్ సాంగ్ తప్పా తప్పా అప్‌డేట్ అందించారు మేకర్స్. హీరోహీరోయిన్లపై వచ్చే ఈ సాంగ్‌ను మే 30న లాంఛ్ చేయనున్నట్టు ప్రకటించారు. ఇప్పటికే విడుదల చేసిన టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్ సినిమాపై అంచనాలు పెంచుతోంది. నిరీక్షణ దాదాపు ముగిసింది. ఈ సీజన్ బిగెస్ట్ ఎంటర్‌టైనర్ మనమే జూన్ 7న విడుదల కానుందని ఇప్పటికే తెలియజేశారు మేకర్స్. మేకర్స్ లాంఛ్ చేసిన చిన్నపాటి క్లూ ఓజీనిజీపౖఽూ వీడియో సినిమా ఎలా ఉండబోతుందో హింట్ ఇచ్చేసింది. ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి ఏడిద రాజా అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. మలయాళ కంపోజర్ హేశమ్ అబ్దుల్ వహబ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. శర్వానంద్ మరోవైపు ఽూరజీసలిజీ 36, ఽూరజీసలిజీ 37 సినిమాలు కూడా చేస్తున్నాడు. ఽూరజీసలిజీ 36కు అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా.. మాళవికా నాయర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుందని చెప్పారు.

## అరుదైన వ్యాధితో బాధపడుతున్న
# నటుడు ఫహద్ ఫాసిల్



మాలీవుడ్ నుంచి టాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చి సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న హీరోల్లో ఒకరు మలయాళ నటుడు ఫహద్ ఫాసిల్. ఇటీవలే ఆవేశం సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేశాడు. ప్రస్తుతం పాన్ ఇండియా మూవీ లవర్స్ ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న పుష్ప ది రూల్‌లో కీలక పాత్రలో నటిస్తున్నాడు. కొత్తమంగళంలోని పీస్ వ్యాలీ పాఠశాల ప్రారంభోత్సవానికి ఫహద్ ఫాసిల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యాడు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు పునరావాసం కల్పించేందుకు తన సహకారం అందించాడు. ఈ సందర్భంగా తన మెంటల్ హెల్త్ గురించి ఫహద్ ఫాసిల్ చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. తనకు 41 ఏండ్ల వయసులో ఏడీహెచ్‌డీ అటెన్షన్ డెఫిసిట్ హైపర్‌యాక్టివిటీ డిజార్డర్ ఉన్నట్టు నిర్ధారణ అయిందని చెప్పాడు. ఇది మెదడు పనితీరుపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. ఈ సమస్య కారణంగా ఎక్కువగా శ్రద్ధ పెట్టలేకపోవడం, కొన్ని సందర్భాల్లో అతిగా ప్రవర్తించడం, తొందరంగా ఆవేశ పడటం లాంటివి తనలో గమనించానని చెప్పాడు. ' ఫహద్ ఫాసిల్ పాఠశాల ఆవరణలో నుంచి వెళుతున్నప్పుడు జబ్బును నయం చేయడం సులభమా అని ఆయనను అడిగాం. ఇది బాల్యంలో నిర్ధారణ అయితే అది సాధ్యమేనన్నారు. 41 ఏళ్ళ వయసులో నిర్ధారణ అయితే అది నయం అవుతుందా అని అడిగితే అప్పుడే తనకు వ్యాధి ఉన్నట్లు వైద్యపరంగా నిర్ధారణ అయిందని చెప్పాడని' స్థానిక మీడియా ఓ కథనంలో రాసుకొచ్చింది. అజాగ్రత్త, హైపర్ యాక్టివిటీ, హైపర్ ఫోకస్, ఇంపల్సివిటీ (ఆకస్మిక నిర్ణయాలు తీసుకోవడం) లక్షణాలు ఏడీహెచ్‌డీ సమస్య ఉన్న వారిలో ప్రధానంగా కనిపిస్తాయి. ఈ పరిస్థితి ఉన్నవారు ఎక్కువగా భిన్నమైన రీతిలో ఆలోచిస్తుంటారు. తమకు ఉన్నట్లు నిర్ధారణ అయినట్లు గతంలో కూడా చాలా మంది నటీనటులు చెప్పారు. ంఆఊఆ రుగ్మత అనేది సాధారణంగా పిల్లలలో గుర్తించబడిన మానసిక రుగ్మతలలో ఒకటి. ఓ వ్యక్తి ఏడీహెచ్‌డీ ఎలా వస్తుందని చెప్పేందుకు నిర్దిష్ట కారణాలేమి లేవు. ఈ రుగ్మతను దూరం చేసేందుకు థెరపీ, మందులు, మానసిక వైద్య నిపుణులను సంప్రదిండటం చేయాల్సి ఉంటుంది.



# చిరంజీవికి అరబ్ ఎమిరేట్స్ గోల్డెన్ వీసా

దేశంలో రెండు అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్‌ను అందకున్న మెగాస్టార్ చిరంజీవి ఇప్పుడు మరో అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) గోల్డెన్ వీసాను ఆయన అందుకున్నారు. వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి యూఏఈ ప్రభుత్వం ఈ వీసాను అందిస్తుంది. తాజాగా దీన్ని అందుకున్న సినీ ప్రముఖుల లిస్ట్‌లో చిరు చేరారు. దీంతో ఆయనకు అభిమానులు శుభాకాంక్షలు చెబుతున్నారు.

పెట్టుబడిదారులు, వ్యవస్థాపకులు, శాస్త్రవేత్తలు, నటులు, అసాధారణ ప్రతిభ కలిగిన గ్రాడ్యుయేట్లకు 10 ఏళ్ల కాలపరిమితితో యూఏఈ ఈ ప్రత్యేక వీసాలను అందిస్తోంది.

ఇంతకుముందు.. చిత్ర పరిశ్రమకు చెందిన రజనీకాంత్, షారుక్ ఖాన్, అల్లు అర్జున్, దుల్కర్ సల్మాన్, త్రిష, అమలాపాల్, మోహన్‌లాల్, మమ్ముట్టి, టొవినో థామస్ వంటి స్టార్‌లకు వీసాలను ఇచ్చారు. ప్రస్తుతం చిరంజీవి విశ్వంభర చిత్రంలో నటిస్తున్నారు. వశిష్ట దర్శకత్వంలో సోషియో ఫాంటసీ చిత్రంగా ఇది రూపొందుతోంది. రూ.200 కోట్లతో యు.వి క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తున్నారు. ఇందులో ఐదుగురు హీరోయిన్లు ఉన్నట్లు టాక్. ఇప్పటికే త్రిష, ఆషికా రంగనాథ్‌లను తీసుకున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. సురభి, ఇషాచావ్లా, మీనాక్షి చౌదరి కూడా ఉన్నట్లు టాక్. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 10న ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది.



# బచ్చలమల్లిగా అల్లరి నరేశ్

'ఆ ఒక్కటీ అడక్కు' తర్వాత హీరో అల్లరి నరేష్ తన తదుపరి ప్రాజెక్ట్‌పై దృష్టి పెట్టారు. అల్లరి నరేష్ అప్ కమింగ్ మూవీ 'బచ్చల మల్లి'లో ఇంటెన్స్ రోల్‌లో కనిపించబోతున్నారు. 'సోలో బ్రతుకే సో బెటర్' ఫేమ్ సుబ్బు మంగదేవి దర్శకత్వంలో.. 'సామజవరగమన, ఊరు పేరు భైరవకోన' వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాలను నిర్మించిన హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను తాజాగా మేకర్స్ విడుదల చేశారు. ల్లరి నరేష్ మునుపెన్నడూ చూడని మాస్ అవతార్‌లో మ్యాసీ హెయిర్, గడ్డంతో ఈ ఫస్ట్ లుక్‌లో కనిపిస్తున్నారు. నరేష్ ఇంటెన్స్ సీరియస్ లుక్‌లో రిక్షా మీద కూర్చుని సిగరెట్ తాగుతూ కనిపించారు. బ్యాక్‌గ్రౌండ్‌లో బాణసంచా కాల్చడం, ఫెరోషియస్ దేవుళ్ల గెటప్‌లతో కూడిన కార్నివాల్‌ను గమనించవచ్చు. హై-వోల్టేజ్ ÷ట్ సీక్వెన్స్ అన్నట్లుగా ఉన్న ఈ ఫస్ట్‌లుక్ పోస్టర్ చూస్తుంటే.. 'బచ్చల మల్లి' సినిమా ఇంటెన్స్ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ అనేది అర్థమవుతోంది. అల్లరి నరేష్ సరసన అమృత అయ్యర్ కథానాయికగా నటిస్తోన్న ఈ సినిమాలో రోహిణి, రావు రమేష్, అచ్యుత్ కుమార్, బలగం జయరామ్, హరి తేజ, ప్రవీణ్, వైవా హర్ష ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.



## బ్రేక్ ఇచ్చిన హీరోతోనే
# మరోసారి కాంబినేషన్..

శ్రీలీల టైమ్ టర్న్ అవుతుందా..? చాలా రోజుల తర్వాత తెలుగు ఇండస్ట్రీలో మళ్లీ ఈమెకు అవకాశాలు క్యూ కట్టబోతున్నాయా..? గుంటూరు కారం తర్వాత ఖాళీగా ఉన్న శ్రీలీలకు.. పాత పరిచయాలే హెల్ప్ అవుతున్నాయేమో అనిపిస్తుంది. కలిసొచ్చిన కాంబినేషన్‌లోనే మరో కు రెడీ అవుతున్నారీ బ్యూటీ. మరి ఏంటది..? ఈ బ్యూటీ బిజీ అయ్యేదెప్పుడు..? గుంటూరు కారం తర్వాత ఊహించని విధంగా శ్రీలీల కెరీర్ నెమ్మదించింది. శ్రీలీల టైమ్ టర్న్ అవుతుందా..? చాలా రోజుల తర్వాత తెలుగు ఇండస్ట్రీలో మళ్లీ ఈమెకు అవకాశాలు క్యూ కట్టబోతున్నాయా..? గుంటూరు కారం తర్వాత ఖాళీగా ఉన్న శ్రీలీలకు.. పాత పరిచయాలే హెల్ప్ అవుతున్నాయేమో అనిపిస్తుంది. కలిసొచ్చిన కాంబినేషన్‌లోనే మరో కు రెడీ అవుతున్నారీ బ్యూటీ. మరి ఏంటది..? ఈ బ్యూటీ బిజీ అయ్యేదెప్పుడు..? గుంటూరు కారం తర్వాత ఊహించని విధంగా శ్రీలీల కెరీర్ నెమ్మదించింది. అప్పటి వరకు చేతినిండా లున్న ఈ బ్యూటీకి.. సడన్ బ్రేకులు పడ్డాయి. పవన్ పొలిటికల్ బిజీ కారణంగా ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ లేట్ అవ్వడం.. విజయ్ దేవరకొండ, గౌతమ్ తిన్ననూరి నుంచి తప్పుకోవడంతో తమిళ ఇండస్ట్రీపై ఫోకస్ చేస్తున్నారు శ్రీలీల. పరిస్థితులు చూస్తుంటే ఉస్తాద్ ఇప్పట్లో మొదలవ్వడం కష్టమే. అలాగే విజయ్ లో మిస్టర్ బచ్చన్ ఫేమ్ భాగ్య శ్రీ భోర్సేను తీసుకున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం తమిళంలో అజిత్‌తో ఓ లో నటిస్తున్నారు శ్రీలీల. ఇలాంటి సమయంలో రవితేజ నుంచి ఈ బ్యూటీకి పిలుపు వచ్చిందని తెలుస్తుంది. మాస్ రాజా 75వ లో ధమాకా కాంబో రిపీట్ కాబోతుంది. సామజవరగమన కి రైటర్‌గా పనిచేసిన భాను భోగవరపు దర్శకత్వంలో రవితేజ ఓ చేస్తున్నారు. సితార ఎంటర్‌టైన్మెంట్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం 2025 సంక్రాంతికి విడుదల కానుంది. శ్రీలీల ఇందులో రవితేజకి జోడీగా నటించబోతున్నారు. ధమాకాతోనే ఈ భామ దశ తిరిగిపోయింది. కెరీర్ కష్టాల్లో ఉన్నపుడు.. సెకండ్ ఇన్నింగ్స్‌లోనూ మాస్ రాజానే మరోసారి శ్రీలీలకు ఆఫర్ ఇస్తున్నారు.

# పదేళ్ల పాలనలో అన్నీ అడ్డదారులే

- తన అధికారం కోసం ప్రజల ఆకాంక్షలు బలి
- ప్రజల ఉద్యమంతో అధికారం.. వారినే అణచివేసిన వైనం
- కేసీఆర్ అండ్ కో తప్పులకు శిక్షలు పడితేనే ప్రజల్లో విశ్వాసం



**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్ళవుతున్నది. పదేళ్ళ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించిందేమిటి? జరిగిన పరిణామాలేమిటి అన్నది గమనిస్తే.. కేసీఆర్ కు అధికారం కోసం ప్రజలు త్యాగం చేశారు. తన అధికారం కోసం కేసీఆర్ ప్రజలను బలిచేశారని విశ్లేషించుకోవాలి. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం సాగిన ఉద్యమాలు, ఉద్యమాల్లో పాల్గొన్న ప్రజలు, వారి ఆశలు గల్లంతయ్యాయి. ఓ కుటుంబం స్వార్థం కోసం ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కారు. తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2వ తేదీన ఏర్పడినప్పటి ఉత్సాహం, సంతోషం అన్ని వర్గాలకు ఎన్నో ఆశలు కల్పించింది. అయితే టీఆర్ఎస్ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కరిమింగిన వెలగపండులా మారి ప్రజలను మోసం చేసింది. చేపల పెంపకం, గొర్రెల పెంపకం వంటి పథకాలతో కులాల వారీగా కులవృత్తుల అభివృద్ధి పేరుతో చేసిన మోసం అంతా ఇంతాకాదు. విద్యావంతులకు ఉపాధి కల్పించలేకపోయారు. పదేళ్ళలో విద్యావంతులు, నిరుద్యోగులు ముప్పై లక్షలు పెరిగారు. నూతన ఉద్యోగాల కల్పనతో కనీసం 5 లక్షల మంది విద్యా వంతులకు ఉపాధి కల్పించడం సాధ్యమే అయినా దానిని పక్కన పెట్టి వారిని మోసం చేశారు. ఉద్యోగం దొరికితే పెళ్లి చేసుకుంటామని లక్షలాది మంది పెళ్లిళ్లు వాయిదాలు వేసుకున్నారు. భూమి లేనివారికి మూడు ఎకరాల భూమి కొని ఇస్తామని చెప్పి అలా చెప్పలేదని కెసిఆర్ స్వయంగా బుకాయించారు. మామూలుగా ప్రభుత్వం నడిపినప్పటికీ ఆరు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేయడం జరిగింది. తెలంగాణలోని కోటి కుటుంబాలపై గత పదేళ్ళలో గత ప్రభుత్వం ఆరు లక్షల చొప్పున అప్పు మీద వేసింది. దీనికి కట్టే కిస్తులు, వడ్డీ బిసి, ఎస్‌సి, ఎస్‌టి వర్గాలకు కేటాయించిన బ్జడెట్‌కన్నా ఎక్కువైపోయింది. కాళేశ్వరం ప్రాజెక్టు వినియోగంలోకి రాకుండానే అసలు, వడ్డీలు కట్టవలసి వస్తున్నది. డబుల్ ఇళ్ల పేరుతో దగా చేశారు. తమ సమస్యలను చెప్పుకోవడానికి ఎవరిని కలవాలో తెలియని అగమ్యగోచర పరిస్థితి గత ప్రభుత్వంలో కొనసాగింది. మంత్రులకు, ఎంఎల్ఎలకు అధికారాలు ఇవ్వలేదు. ముఖ్యమంత్రి ఎవ్వరికీ అందుబాటులో లేకుండా పోయారు. అలా పరిపాలన కుంటుపడింది. సెక్రటేరియేట్‌కు రాని ముఖ్యమంత్రిగా కెసిఆర్ భారత దేశంలోనే పేరు తెచ్చుకున్నారు. అన్నింటికి మించి అధికారం కోసం అడ్డదారులు తొక్కారు. ఫోన్ ట్యాపింగ్‌తో వ్యవస్థను దెబ్బతీసారు. అయినా బుద్ధి కలగడం లేదు. తప్పులును ఒప్పుకోవడం లేదు. తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజురోజుకో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అప్రూవర్‌గా మారిన మాజీ డీసీపీ రాధాకిషన్ రావు వాంగ్మూలంలో సంచలన విషయాలు బయటకు వస్తున్నాయి. బీఆర్ఎస్ పార్టీకి ఇబ్బందిగా మారిన వ్యక్తుల ఫోన్ల పై నిఘా పెట్టినట్లు ఈ కేసులో నిందితుడిగా ఉన్న రాధాకిషన్‌రావు తన వాంగ్మూలంలో ఒప్పుకున్నట్లు అధికారులు ప్రకటించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మీడియా యజమానులకు కూడా వదల్లేదని తెలిపారు. కీలక ఛానళ్ల యజమానుల ఫోన్లు సైతం ట్యాప్ చేసినట్లు తెలిపారు. ఇప్పటి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేతో వివాదాలున్న శంబీపూర్ రాజుపై, కడియం శ్రీహరితో ఉన్న రాజయ్య విభేదాలపై నిఘా పెట్టామని తెలిపాడు. తాండూరు ఎమ్మెల్యేతో పట్నం మహేందర్‌రెడ్డి దంపతులకు ఉన్న విభేదాలపైనా ఓ కన్నేసి ఉంచినట్లు రాధాకిషన్ రావు వెల్లడించారు. ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులపైనా నిఘా పెట్టామన్నారు. అప్పటి బీఎస్పీ నేత ప్రవీణ్‌కుమార్, తీగల కృష్ణారెడ్డి, తీన్మార్ మల్లన్న ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు ఒప్పుకున్నారు. వారితో పాటు కాంగ్రెస్ నేత జానారెడ్డి కుమారుడు రఘువీర్‌రెడ్డి, సరిత తిరుపతయ్యపై నిఘా పెట్టామన్నారు. జువ్వాడి నర్సింగరావు, వంశీకృష్ణ, కవ్వంపల్లి సత్యనారాయణతోపాటు ఈటల రాజేందర్, బండి సంజయ్, ఎంపీ అరవింద్ ఫాలోవర్ల ఫోన్లపై నిఘా పెట్టినట్లు రాధాకిషన్ పేర్కొన్నాడు. కొందరు మీడియా యజమానుల వాట్సప్, స్నాప్‌చాట్‌లో మాట్లాడిన వారి వివరాలు సేకరించినట్లు తెలిపారు. ఇంటర్నెట్ ప్రొటోకాల్ డేటా రికార్డులను ప్రణీత్‌రావు విశ్లేషించారని రాధాకిషన్‌రావు అంగీకరించారు. కవితను లిక్కర్ కేసు నుంచి తప్పించేందుకు ప్రయత్నాలు అంతే కాకుండా బీఎల్ సంతోష్ ని అరెస్ట్ కనుక చేస్తే తన కూతురు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను లిక్కర్ కేసు నుంచి తప్పించవచ్చు అని అప్పటి సీఎం కేసీఆర్ భావించారని రాధాకిషన్ రావు వాంగ్మూలంలో పేర్కొన్నారు. దశాబ్ద కాలంలో కెసిఆర్ సాధించిన విజయాలు ఇవే. ఆయన అధికార దాహానికి ప్రజలు, నేతలు బలయ్యారు. తెలంగాణ ఆగమయ్యింది. అప్పులకుప్పగా మారింది. దీనికి ఆయన మూల్యం చెల్లించుకోవాల్సిందే. చేసని పత్పులపై శిక్షలు పడేలా ప్రభుత్వం చర్యలు ఉంటేనే కాంగ్రెస్‌ను కూడా ప్రజలు నమ్ముతారు.



# ఎవరికి ఎన్ని సీట్లు..

## ఏడు దశల పోలింగ్‌తో ఉత్కంఠలో నేతలు

### ఎవరికి వారే సొంత విశ్లేషణలు

# ఎవరు విజేతలు?

**న్యూఢిల్లీ, మే 28 :** బీజేపీకి సొంతంగా మెజారిటీ వస్తుందా? రాదా? అనే ఎడతెగని చర్చ ఇప్పుడు దేశవ్‌ఆయప్తంగా సాగుతోంది. ఇండియా కూటమిదే అధికారం అని ఆ కూటమి అనుకూల ప్రజలు, నాయకుల, మీడియా ఘోషిస్తోంది. మరోదశ జూన్ 1న ఎన్నిక పూర్తయితే 4న కౌంటింగ్‌తో విజేతలు ఎవరు, పరాజితులు ఎవరన్నది తేలనుంది. ఈ క్రమంలో జాతీయ ప్రధాన స్రవంతి న్యూస్ టెలివిజన్ చానళ్ల నుంచి ప్రాంతీయ వార్తా చానళ్ల వరకూ, ఇంకా వందలాది యూట్యూబ్ చానళ్ల వరకూ ముందు నుంచే పార్లమెంటు ఎన్నికల ఫలితాలపై చర్చోపచర్చలు, అంచనాలు, విశ్లేషణలు చేస్తున్నాయి. ఇప్పుడు కేంద్రంలో సొంత మెజారిటీతో ఎన్డీయేకు నాయకత్వం వహిస్తున్న బీజేపీ వరుసగా మూడోసారి కూడా సాధారణ మెజారిటీకి అవసరమైన 272 స్థానాలు దక్కించుకుంటుందా అన్న చర్చ మరోవైపు సాగుతోంది. సొంత మెజారిటీ రాకుంటే తన కూటమిలో భాగస్వాములైన జేడీయూ, జేడీఎస్, ఎల్జేపీ, ఎన్సీపీ, శివసేన చీలికవర్గాల మద్దతుతో బీజేపీ ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏర్పాటు చేయక తప్పదనే సంకేతాలు ఇస్తున్నారు. మరోవైపు ప్రశాంత్ కిశోర్, యోగేంద్ర యాదవ్ లాంటి అంచనాకర్తలు మోడీకి పూర్తి మెజార్టీ వస్తుందని చెబుతున్నారు. వివిధ టీవీ చానళ్లు చర్చల మీద చర్చలు జరిపిస్తూ ఎన్నికల నిపుణులతో అంచనాలను చెప్పించడం ద్వారా ప్రజల మూడ్ ఇదేనంటే ప్రచారం చేసుకుం టున్నాయి. 2004, 2009 ఎన్నికల్లో వరుసగా మెజారిటీ సీట్లు సాధించిన యూపీఏ పదేండ్లు నాయకత్వం వహించిన కాంగ్రెస్ పార్టీకి ఆ ఎన్నికల్లో వచ్చినవి వరుసగా 145, 206 లోక్‌సభ సీట్లే. అనూహ్య రీతిలో బీజేపీ 2014, 2019 పార్లమెంటు ఎన్నికల్లో సాధారణ మెజారిటీకి అవసరమైన సీట్ల కంటే కాస్త ఎక్కువే అంటే 282, 303 స్థానాలు సంపాదించడంతో దేశంలో తిరుగులేని ఆధిపత్యానికి తెరతీసింది. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ హత్యానంతరం 1984 డిసెంబర్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ 415 సీట్లతో భారీ మెజారిటీ సాధించింది. ఆ తర్వాత వరుసగా 1989, 1991, 1996, 1989, 1999, 2004, 2009 పార్లమెంటు ఎన్నికల్లో ఏ జాతీయ పార్టీకి మ్యాజిక్ ఫిగర్‌గా పరిగణించే 272 స్థానాలు రాలేదు. కిందటి రెండు లోక్‌సభ ఎన్నికల్లో త్రిశంకు లోక్‌సభకు అవకాశం లేకుండా ప్రజలు తీర్పు ఇవ్వడంతో ఈసారి హంగ్ తప్పదన్న చర్చను ఇండియా కూటమి నుంచే ప్రారంభించారు. బీజేపీ వచ్చీచెడీ సింపుల్ మెజారిటీ సాధిస్తుందని కొందరు, 180 సీట్లు దాటవని మరికొందరు చెబుతున్నారు. ఇప్పుడు మీడియాలో, బయటా ఇవి ఆసక్తికర అంశాలుగా మారాయి. ఎలక్షన్ కన్సల్టింగ్ సంస్థ ఐపాక్ మాజీ అధినేత ప్రశాంత్ కిశోర్ ఈ ఎన్నికల్లో బీజేపీకి 400 లేదా 370కి మించి సీట్లు రావడం అసాధ్యమంటూనే సాధారణ మెజారిటీ ఈ పార్టీ ఖాయంగా సాధిస్తుందని జోస్యం చెప్తున్నారు. బీజేపీ సాధించే పార్లమెంటు సీట్లపై ఇలా అంచనాలు సాగుతుంటే, ప్రధాన ప్రతిపక్ష హోదా కిందటి రెండు ఎన్నికల్లో దక్కించుకోలేని కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోని ఇండియా కూటమిదే అధికారమని కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నారు. బీజేపీకి కిందటి రెండు ఎన్నికల్లో వచ్చిన విధంగా సొంతంగా మెజారిటీ 2024లో రాదని, అయితే తన ఎన్డీయే మిత్రపక్షాలకు వచ్చిన సీట్లతో బీజేపీకి వచ్చిన స్థానాలను కలిపితే సాధారణ మెజారిటీకి అవసరమైన బలం సమకూరు తుందని యోగేంద్ర అంచనా వేశారు. అలాగే, ఎవరూ జోస్యం చెప్పడానికి సాహసం చేయని రీతిలో ఆయన ఈసారి కాంగ్రెస్ పార్టీకి 85 నుంచి వంద సీట్లు వస్తాయని, 'ఇండియా' కూటమి పార్టీలకు వచ్చే సీట్లు కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుకు ఏ మాత్రం సరిపోవని కూడా అంచనా వేశారు. అయితే, కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడోసారి కూడా 'సెంచరీ' చేసే అవకాశం లేదని, ఈ పార్టీ అగ్రనేత అసలు లక్ష్యం తన బలం 52ను 70 సీట్లుకు పెంచుకోవడమేనని అనేక మంది రాజకీయ పండితులు సాధికారికంగా చెప్తున్నారు. ఏదేమైనా, దాదాపు రెండున్నర నెలల సుదీర్ఘ జాతీయ ఎన్నికల ప్రక్రియ కారణంగా అనేక మంది ఎన్నికల నిపుణులు, విశ్లేషకులు తగినన్ని సంఖ్యా వివరాల ఆసరా లేకుండానే తమ అంచనాలు ప్రచారంలో పెట్టుకోవడానికి అవకాశం వచ్చింది. ఇకపోతే ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా చెప్పబడే భారత్‌లో ఆ ప్రజాస్వామ్య పక్రియలో అతి కీలకమైన పోలింగ్ సమాచారాన్ని వెల్లడించడంలో ఇసి ఇలా మీనమేషాలు లెక్కించడం దేశ ప్రతిష్టకు కూడా భంగకరం. ఓటింగ్ శాతం వివరాలను వెల్లడించడానికి తొలిదశ పోలింగ్ ముగిశాక 11 రోజులు, రెండో దశ పూర్తయ్యాక నాలుగు రోజులూ పట్టడం విస్తుగొలుపుతోంది. అంతేగాక పోలింగ్ ముగిసిన తరువాత ప్రకటించిన దానికంటె నాలుగైదు శాతం అధికంగా జరిగిందని తుది ఓటింగ్ వివరాలు వెల్లడించడం సందేహాలను మరింత పెంచుతోంది. ఇసి డేటా విశ్వసనీయతపైనే నీలినీడలు ముసురుకుంటున్న పరిస్థితి. గత ఎన్నికలన్నిటా పోలింగ్ ముగిసిన 24 గంటల్లోనే తుది వివరాలు వెల్లడించిన కమిషన్ ఈ ఆధునిక ఇంటర్నెట్ యుగంలో ఇంత ఆలస్యం ఎందుకు చేస్తోందన్నది ఎవరికీ అంతుపట్టడం లేదు. లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ముగిసిన 48 గంటల్లోగా పోలింగ్ కేంద్రాల వారీగా ఓటింగ్ వివరాలను ఇసి తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని, దీనిపై ఇసికి తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్, కామన్ కాజ్ సంస్థలు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. మొదటి, రెండవ విడత పోలింగ్ ముగిసిన తర్వాత ఇసి వెల్లడించిన పోలింగ్ శాతం కంటే ఆ తర్వాత విడుదల చేసిన ఓటింగ్ శాతం 5-6శాతం ఎక్కువగా ఉన్నదని వచ్చిన ఆరోపణలను ఇక్కడ ఎలా విశ్లేషించాలన్నదే సమస్య. ఓటింగ్ వివరాల వెల్లడిపై ఇసిని ఆదేశించలేమని సర్వోన్నత న్యాయస్థానం సైతం చేతులెత్తేయడం ప్రజాస్వామిక శక్తులకు తీవ్ర నిరాశ కలిగించింది. ఈ క్రమంలో సుదీర్ఘకాలం పాటు ఎన్నికల కారణంగా ఎవరికి వారు సొంత అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు.

# సన్నబియ్యం టెండర్ల రద్దు

**• విపక్షాల పోరుతోనే రద్దు నిర్ణయం • మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి**



**హైదరాబాద్, ప్రజానావ :** సన్నబియ్యం టెండర్ల వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు దిగింది. సన్న బియ్యం టెండర్లను రద్దు చేసినట్టు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తమ వద్ద ఉన్న సన్నధాన్యంతో బియ్యం సరఫరా చేస్తామని పేర్కొన్నారు. దీంతో భారీ కుంభకోణానికి అడ్డుకట్ట పడిందని, ప్రభుత్వానికి భారీ మొత్తంలో నష్టం తప్పినట్టయిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కావాలనే టెండర్లలో ఎక్కువ ధరలు కోట్ చేశారని మాజీమంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. టెండర్లు కావాలనే వేశారని, ఆరోపణలు రావడంతో రద్దుచేశారని అన్నారు. ఇటీవల గురుకులాలతోపాటు మధ్యాహ్న భోజనం పథకం కోసం 2.20 లక్షల టన్నుల సన్న బియ్యం కొనుగోలుకు పౌరసరఫరాల సంస్థ టెండర్లు పిలించింది. టెండర్లలో నాలుగు సంస్థలు పాల్గొని బిడ్ దాఖలు చేశాయి. ఆయా కంపెనీలు రింగ్ అయినట్టుగా ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నాలుగు సంస్థలు కూడా దాదాపు ఒకే ధరను కోట్ చేయడం గమనార్హం. ఒక్కో సంస్థ కేవలం 10 పైసల తేడాతో బిడ్ దాఖలు చేసినట్టు తెలిసింది. సగటున కేజీకి రూ.57 చొప్పున ధర కోట్ చేశాయి. టెండర్లను బహిర్గతం చేసిన తర్వాత ధరపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. బహిరంగ మార్కెట్‌లోనే రూ.42-45 మధ్య కేజీ సన్న బియ్యం లభించే పరిస్థితి ఉంటే, రూ.57కు కొనుగోలు చేయాలన్న పౌరసరఫరాల శాఖ నిర్ణయంపై విమర్శలు వెల్లువెత్తాయి. టెండర్ల మాటున రూ.330 కోట్ల కుంభకోణం జరుగుతున్నదంటూ బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఆరోపించారు. ప్రతిపక్షాల నుంచి ఆరోపణలు వెల్లువెత్తడం, ప్రజల్లోనూ దీనిపై తీవ్ర వ్యతిరేకత వస్తుండటంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు దిగింది. ఈ అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి కూడా సీరియస్ అయినట్టు తెలిసింది. వెంటనే సన్నబియ్యం కొనుగోలు టెండర్లను రద్దు చేయాలని అదేశించినట్టు సమాచారం. దీంతో అధికారులు టెండర్లను రద్దు చేశారు. అందుబాటులో ఉన్న ధాన్యం అమ్మేసి, బియ్యం కొనుగోలు చేయాల్సిన అవసరం ఏమిటనే ప్రశ్నలు వినిపించాయి. దీంతోపాటు ధాన్యం టెండర్లలో పాల్గొని టెండర్ దక్కించుకున్న సంస్థలే బియ్యం టెండర్లలో పాల్గొనడంపై అనుమానాలు వ్యక్తమయ్యాయి.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయం

### బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వెల్లడి

**ఖమ్మం, ప్రజానావ :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు. ఇప్పటి వరకు జరిగిన నాలుగు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులే గెలిచా రని చెప్పారు. కాంగ్రెస్ పార్టీని గ్రాడ్యుయేట్స్ తిరస్కరించారని వెల్లడించారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలువబోతున్నారని స్పష్టం చేశారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, పార్టీ నాయకులతో కలిసి ఆయన ఖమ్మంలో మీడి యాతో మాట్లాడారు. రాకేశ్ రెడ్డికి మద్దతు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మోసకారి అని ప్రజలకు తెలిసిపోయిందన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు. తెలంగాణ పట్ల బాధ్యత, అవగాహన లేని సీఎం రేవంత్ రెడ్డి అని విమర్శిం చారు. తెలం గాణ చిహ్నం మారిస్తే ప్రజల బతుకులు మారవ ని ఆగ్రహం వ్యక్తంచేశారు. గొలుసుకట్టు చెరువులకు రూపక ల్పన చేసిందే కాకతీయ రాజులన్నారు. తెలంగాణ అభివృద్ధికి గోల్కొండ నవాబులు చేసిన కృషిని మరువొద్దని సూచించారు. కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేసే దమ్ము ఎవరికీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఉన్నంత వరకు కేసీఆర్ పేరు నిలిచి ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్టాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిందే కేసీఆరేనని చెప్పారు.

# పత్తి విత్తనాల కోసం రైతుల ఆందోళన



**ఆదిలాబాద్, ప్రజానావ :** విత్తనాల కోసం రైతన్నలు అష్టక ష్టాలు పడుతున్నారు. ఉదయం నుంచే ఫర్టిలైజర్ షాపు ల ముందు క్యూలైన్లలో వేచిఉంటున్నారు. అయినా విత్తనాలు దొరక్కపోవడంతో ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. డిమాండ్ మేర విత్తనాలు సరఫరా చేయడం లేదని, వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తు న్నారని ఆరోపిస్తున్నారు. అదిలాబాద్ జిల్లాలో పత్తి విత్తనాల కొరత రైతులును వేధిస్తుంది. రాశి-2 పత్తి విత్తనాల కోసం రైతులు వారం రోజులుగా పడి గాపు లు కాస్తున్నారు. మంగళవారం విత్తనాలు రావడంతో రైతులు విత్తన దుకాణాల వద్ద బారులు తీరారు. ఉదయం 7 గంటల నుంచి ఆదిలాబాద్‌లోని దుకాణాల ముందు క్యూ కట్టారు. రైతులు విత్తనాల కోసం అధిక సంఖ్యలో తరలిరావడంతో పోలీసులు పంపిణీ కేంద్రా లకు చేరుకొని విత్తనాల పంపిణీ పరిశీలిస్తున్నారు. పోలీసు బందోబస్తు మధ్య వ్యాపారులు రైతులకు విత్త నాలు పంపిణీ చేస్తున్నారు. ఒక్కో రైతుకు రెండు ప్యాకె ట్లు మాత్రమే ఇస్తున్నారు. తమకు అవసరమైన విత్తనా లు సరఫరా చేయడం లేదని కేవలం రెండు బ్యాగులు మాత్రమే ఇస్తున్నారు అంట రైతుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా, పెద్ద సంఖ్యలో రైతులు తరలిరావ డంతో గందరగోళం ఏర్పడింది. దీంతో పోలీసులు, రైతులకు మధ్య తోపులాట చోటుచేసుకున్నది. అన్నదా తలపై పోలీసులు లాఠీచార్జీ చేశారు. కాగా, జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. మెట్‌పల్లి వ్యవసాయ కార్యాలయం వద్ద జీలుగు, జనుము విత్తనాల కోసం రైతులు బారులు తీరారు. మూడు కేంద్రాల్లో రైతులకు వెయ్యి బస్తాల విత్తనాలు మాత్రమే పంపిణీ చేస్తున్నారు. మరో 2500 బస్తాల విత్తనాలు అవసరం ఉంటుందని తెలిపారు.

# రోహిత్‌శర్మను ముంబై వదులుకుంటుందా?

## 2025లో రిటైన్ చేసుకోవడం కష్టమేనా!




**ముంబై:** ఐపీఎల్ 2024 సీజన్ సక్సెస్‌ఫుల్‌గా ముగిసింది. అసాధారణ ప్రదర్శనతో పూర్తి ఆధిపత్యం చెలాయించిన కోల్‌కతా నైట్‌రైడర్స్ ఛాంపియన్‌గా నిలిచింది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన ఫైనల్లో సమష్టి ప్రదర్శనతో 8 వికెట్ల తేడాతో గెలిచిన కేకేఆర్ మూడోసారి ఐపీఎల్ ట్రోఫీ ని ముద్దాడింది. మరోవైపు ఈ సీజన్‌లో ముంబై ఇండి యన్స్ దారుణంగా విఫలమైంది. కెప్టెన్సీ మార్పు నిర్ణయం ఆ జట్టుకు తీరని నష్టం చేసింది. 14 మ్యాచ్‌ల్లో 4 విజయాలు మాత్రమే నమోదు చేసి పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచింది. టోర్నీలోనే అత్యధిక టైటిళ్లు గెలిచిన ముంబై ఇండియన్స్.. స్వయంకృపరాధంతోనే 10వ స్థానానికి పడిపోయింది. కెప్టెన్సీ మార్పుతో జట్టు రెండుగా విడిపోవడం.. స్టార్ ఆటగాళ్ల ఫామ్ కోల్పోవడం జట్టు వైఫల్యాలకు కారణమైంది. వచ్చే సీజన్‌కు ముందు మెగా వేలంలో జరగనుంది. దాంతో జట్లన్నీ పూర్తిగా మారిపోనున్నాయి. ఇప్పటి వరకు అయితే ఐపీఎల్ 2025 మెగా వేలానికి సంబంధించిన రిటైన్ పాలసీ ఫైనల్ కాలేదు. కానీ ఐపీఎల్ 2022 మెగా ఆక్షన్ ప్రకారం అయితే ఫ్రాంచైజీ లు గరిష్టంగా నలుగురి ఆటగాళ్లను మాత్రమే తీసుకోవాల్సి ఉంటుంది. ఇందులో ముగ్గురు భారత క్రికెటర్లు, ఒక విదేశీ క్రికెటర్ లేదా ఇద్దరు భారత క్రికెటర్లు, ఇద్దరు విదేశీ క్రికెటర్లు ఉండొచ్చు. టీమ్స్ పర్స్ వాల్యూ పెంచే అవకాశం ఉంది. అయితే కొన్ని ఫ్రాంచైజీలు రిటైన్ చేసుకు నే ఆటగాళ్ల సంఖ్య 8కి పెంచాలని కోరుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. రిటైన్ పాలసీ రూపొం దించిన తర్వాత ఆయా ఫ్రాంచైజీలు వదులుకునే ఆటగాళ్లపై క్లారిటీ రానుంది.

### ఎవరా ముగ్గురు?

ఒకవేళ నలుగురి ఆటగాళ్లకు మాత్రమే అవకాశం ఇస్తే.. ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాతో పాటు సూర్యకుమార్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రాలను రిటైన్ చేసు కునే అవకాశం ఉంది. వయసు రీత్యా రోహిత్ శర్మకు ముంబై ఇండియన్స్ వీడ్కోలు పలకవచ్చు. టీ20 ప్రపంచ కప్ 2024 అనంతరం రోహిత్ శర్మ రిటైర్మెంట్ తీసుకుంటాడనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. అయితే రిటెన్షన్‌కు జస్‌ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్ అంగీకరిస్తాడా? అనేది కూడా సందేహంగా మారింది. ఇతర జట్లలోకి వెళ్తే వారికి కెప్టెన్సీ పగ్గాలు దక్కే అవకాశం ఉంది. ఆ దిశగా ఆలోచిస్తే ఈ ఇద్దరూ ముంబై ఇండియన్స్‌కు దూరం కావచ్చు. ఏది ఏమైనా ముంబై ఇండియన్స్ రిటైన్ చేసుకునే ఆటగాళ్లు ఎవరా? అనేది ఆసక్తికరంగా మారింది. ఒకవేళ రోహిత్ శర్మను కూడా తీసుకోవాలని భావిస్తే.. అతనితో పాటు హార్దిక్ పాండ్యా, సూర్య, బుమ్రా రిటైన్ జాబితాలో ఉండవచ్చు. అయితే రిటైన్ పాలసీ ప్రకారం నలుగురు క్యాప్డ్ ప్లేయర్లకు అవకాశం ఉండదు. అదే జరిగితే ముంబైకి ముగ్గురే మిగులుతారు.




# టీమిండియా హెడ్‌కోచ్‌గా గంభీర్?


• సుదీర్ఘ చర్చలు జరిపిన బీసీసీఐ • సానుకూలంగా స్పందించిన మాజీ ఓపెనర్

**ముంబై:** మాజీ క్రికెట్ దిగ్గజం, కేకేఆర్ మెంటర్ గౌతమ్ గంభీర్ టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతం గంభీర్ ఖరారైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో.. గంభీర్‌తో బీసీసీఐ సుధీర్ఘ చర్చలు జరిపినట్లు సమాచారం. గంభీర్‌తో 4 గంటలపాటు బీసీసీఐ సెక్రటరీ జైషా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో గంభీర్ కూడా సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. కాగా.. ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌కి 3 సార్లు టైటిల్ అందించాడు గంభీర్. 2012, 2014లో గంభీర్ కెప్టెన్‌గా ఉన్నప్పుడు కేకేఆర్ కి టైటిల్ అందించి పెట్టాడు. తాజా సీజన్‌లో టైటిల్ సాధించిన కేకేఆర్.. ఆ జట్టుకు గంభీర్ మెంటర్‌గా ఉన్నాడు. 2021, 2022 సీజన్లలో లక్నోకి మెంటర్‌గా ఉన్న గౌతం గంభీర్.. ఈ రెండు సీజన్లలో లక్నోని గంభీర్ ప్లేఆఫ్స్ కు చేర్చాడు. ఈ క్రమంలో.. టీమిండియా హెడ్ కోచ్‌గా గంభీర్ అయితేనే జట్టు మరింత పటిష్టంగా ఉంటుందని పలువురు క్రికెట్ దిగ్గజాలతో పాటు.. ఎక్స్‌పర్ట్స్ భావిస్తున్నారు. వచ్చే నెలతో కోచ్‌గా ద్రావిడ్ పదవీ కాలం ముగియనుంది. హెడ్ కోచ్‌గా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని బీసీసీఐ ద్రవిడ్‌ను కోరినప్పటికీ.. అతను ఆసక్తి లేదని చెప్పాడు. మరోవైపు.. నేషనల్ క్రికెట్ అకాడమీ కోచ్‌గా ఉన్న వీవీఎస్ లక్ష్మణ్‌ను కూడా బీసీసీఐ అడిగింది. అతను కూడా తనకు ఆసక్తి లేదని చెప్పాడు. ఈ క్రమంలో.. బీసీసీఐ గౌతం గంభీర్‌ను సంప్రదించారు. హెడ్ కోచ్‌గా ఓకే చెప్పినట్లు తెలుస్తోంది. హెడ్ కోచ్‌గా గంభీర్ అధికారిక ప్రకటనే ఆలస్యం అని బీసీసీఐ వర్గాలు అంటున్నాయి. కోచ్ పదవికి సంబంధించి బీసీసీఐ కార్యదర్శి జై షా, గంభీర్‌ల మధ్య డీల్ కుదిరిందని.. ఈ విషయమై అతి త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడుతుందని సదరు ఫ్రాంచైజీ ఓనర్ చెప్పినట్లు సమాచారం.

### గంభీర్-జై షా డిస్కషన్

కాగా ఐపీఎల్ ఫైనల్ ముగిశాక గంభీర్-జై షా చాలాసేపు బహిరంగంగా మాట్లాడుకోవడం అందరూ చూశారు. టీమిండియా హెడ్ కోచ్ పదవి పైనే ఈ డిస్కసన్ జరిగినట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. ఆ తర్వాత గంభీర్‌ను ప్రధాన కోచ్‌గా నియమించే విషయమై బీసీసీఐ సమావేశం జరిగినట్లు సమాచారం. అయితే, టీమిండియా హెడ్ కోచ్ పదవిని చేపట్టే అంశంపై ఇటు గౌతం గంభీర్ గానీ, అటు బీసీసీఐ గానీ ఇప్పటివరకూ స్పందించలేదు. దీంతో క్రికెట్ అభిమానుల్లో ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ పదవికి పలువురు విదేశీ మాజీ ఆటగాళ్ల పేర్లు సైతం బీసీసీఐ పరిశీలనకు వచ్చినట్లు వార్తలు వచ్చాయి.

# కొందరు ఆటగాళ్లపై వేటు వేయాలని భావిస్తున్న కావ్య మారన్



**హైదరాబాద్, ప్రజానావ:** టోర్నీ ఆద్యంతం విజయాలతో హోరెత్తించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ తుది మెట్టుపై బోల్తా పడింది. ఫైనల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ చేతిలో ఓటమిపాలై కప్‌ను చేజార్చుకుంది. కనీస పోటీ ఇవ్వకుండానే ప్రత్యర్థికి దాసోహమైంది. అయితే టైటిల్ పోరు మినహా మిగిలిన ఈ సీజన్‌లో ఎస్ఆర్‌హెచ్ చేసిన పోరాటం అద్వితీయం. క్రికెట్ ప్రపంచం ఉలిక్కిపడేలా, ప్రత్యర్థులు సలామ్ కొట్టేలా విధ్వంసం నెలకొల్పారు. రికార్డులను బ్రేక్ చేస్తూ చరిత్రను తిరగరాస్తూ పోరాడారు. అయితే ఈ సీజన్‌లో సన్‌రైజర్స్‌కు ఎన్నో సానుకూలాంశాలతో పాటు ప్రతికూలాంశాలు ఉన్నాయి. గత సీజన్‌లో ఎస్ఆర్‌హెచ్ పేలవ ప్రదర్శన చేసింది. 2023లో పాయింట్ల పట్టికలో అట్టడుగన నిలిచిం ది. ఆ తర్వాత కీలక ఆటగాళ్లను కొనుగోలు చేసి ఈ ఏడాది రన్నరప్‌గా నిలిచింది. అయితే విజేతగా నిలవడానికి జట్టును మరింత సానబెట్టేలా ఎస్ఆర్‌హెచ్ మేనేజ్మెంట్ భావిస్తుంది. ఫైనల్ ఓటమి బాధతో ఫ్రాంచైజీ కోఓనర్ కావ్య మారన్ కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలుస్తుంది. ఈ క్రమంలో కొందరు ఆటగాళ్లపై వేటు వేయాలని భావిస్తున్నారు. జట్టుకు భారంగా ఉన్న ఆటగాళ్లను వదిలిపెట్టాలని నిర్ణయించుకున్నారు. ఈ సీజన్‌లో దారుణంగా విఫలమైన అబ్దుద్ సమద్‌పైనే తొలి వేటు పడనున్నట్లు తెలుస్తుంది. బెంగళూరు వేదికగా జరిగిన ఆర్సీబీ మ్యాచ్ మినహా ఒక్క మ్యాచ్‌లో కూడా చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేదు. కీలక మ్యాచ్‌ల్లో తడబడ్డాడు. క్వాలిఫయిర్-1లో 16 పరుగులు, క్వాలిఫయిర్-2లో డకౌట్, ఫైనల్‌లో కేవలం నాలుగు పరుగులే చేశాడు. తుది జట్టు కూర్పులో ఇమడని ఆటగాళ్లను కూడా వదిలిపెట్టాలని ఫ్రాంచైజీ ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. అభిషేక్ శర్మ, రాహుల్ త్రిపాఠి, ట్రావిస్ హెడ్ ఓపెనర్లుగా ఉండటంతో ఎక్కువగా అవకాశాలు దక్కని మయాంక్ అగర్వాల్‌కు సన్‌రైజర్స్ గుడ్‌బై చెప్పనుంది. అలాగే విదేశీ స్టార్ ప్లేయర్లు ఎయిడెన్ మార్క్‌రమ్, గ్లెన్ ఫిలిప్స్, మార్కో జేన్సన్, యువ క్రికెటర్లు అన్మోల్‌ప్రీత్ సింగ్, సన్వీర్ సింగ్, ఉమ్రాన్ మాలిక్‌ను విడిలిపెట్టనున్నట్లు తెలుస్తోంది. అన్మోల్‌ప్రీత్, సన్వీర్ సింగ్‌కు తక్కువ అవకాశాలే ఇచ్చినప్పటికీ పేలవ ఆటతో నిరాశపరిచారు.

# కోహ్లి తన స్థాయిని తగ్గించుకోవాలి : అంబటి రాయుడు

**హైదరాబాద్, ప్రజానావ:** స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై టీమిండియా మాజీ ప్లేయర్ అంబటి రాయుడు తీవ్ర వ్యాఖ్యలను చేస్తూనే ఉన్నాడు. తాజాగా కోహ్లి గురించి మరోసారి విశ్లేషిస్తూ రాయుడు వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. అయితే దీనిపై లైవ్‌లోనే ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ కెవిన్ పీటర్సన్, స్పోర్ట్స్ యాంకర్ మయంతి లాంగర్ తీవ్రంగా తప్పుపట్టారు. ఐపీఎల్-2024లో ఆర్సీబీ-సీఎస్కే ఆఖరి లీగ్ మ్యాచ్ ముగిసిన అనంతరం రాయుడు రచ్చ లేపుతు న్నాడు. ప్లేఆఫ్స్‌కు చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో సీఎస్కేను మట్టికరిపించి బెంగళూరు తదుపరి దశకు దూసుకెళ్లింది. అప్పటి నుంచి చెన్నై మాజీ ప్లేయర్ అంబటి రాయుడు ఆర్సీబీ, కోహ్లిని లక్ష్యంగా చేసుకుంటూ ఘాటు వ్యాఖ్యలు చేస్తున్నాడు. కోహ్లిని విమర్శించడం, ఆర్సీబీ ఓడిపోతే రాయుడు సంబరాలు చేసుకోవడం గమనార్హం. దీంతో రాయుడు పట్ల నెట్టింట వ్యతిరేకత వస్తుంది. అయితే తాజాగా రాయుడు మరోసారి కోహ్లి గురించి ప్రస్తావించాడు. కోహ్లి తన ఆట స్థాయిని తగ్గించుకోవాలని, అప్పుడే ఆర్సీబీలో యువ క్రికెటర్లు ఒత్తిడి లేకుండా ఆడతారని అభిప్రాయపడ్డాడు. "విరాట్ కోహ్లి అత్యున్న ప్రమాణాలు నెలకొల్పాడు. అయితే తన జట్టులో ఉన్న యువ ఆటగాళ్లకు ఇది కష్టంగా మారుతుంది. ఆ స్థాయిలో ప్రదర్శన వాళ్లు అందుకోలేకపోతున్నారు. ఆ ప్రమాణాలతో కోహ్లి తనలా జట్టు ప్రదర్శన చేయాలని కోరుకుంటున్నాడు" అని రాయుడు అన్నాడు.



Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. TELTEL02116